https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 350 | కర్నూలు | మంగళవారం జనవరి 20 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# దావోస్‌కు సీఎం చంద్రబాబు నాయుడు

## జ్యూరిచ్‌లో ఎన్నారై టిడిపి నేతల ఘన స్వాగతం



అమరావతి,జనవరి19(శ్రీచక్ర) : స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బయలుదేరి వెళ్లారు. జ్యూరిచ్‌లో చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడు బృందానికి యూరప్‌లోని 20కిపైగా దేశాల నుంచి ఎన్నారైలు, టీడీపీ కార్యకర్తలు భారీగా తరలి వచ్చి స్వాగతం పలికారు. అలాగే స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్ ఘనస్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబుతో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆయనతో సమావేశం కావడం తనకు ఆనందంగా ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అందుకు సంబంధించిన ఫొటోలను సీఎం చంద్రబాబు నాయుడు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.అలాగే దావోస్ – క్లోస్టర్స్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశం కోసం జ్యూరిచ్ చేరుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. 'సంభాషణ స్ఫూర్తి' అనే థీమ్‌తో జరిగే ఈ సమావేశం, భవిష్యత్తును రూపొందించడానికి ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యాపార, ప్రభుత్వం, అంతర్జాతీయ సంస్థలు, పౌర సమాజం, విద్యా సంస్థల నుండి నాయకులను ఒకచోట చేర్చే ప్రపంచ వేదిక ఈ ఫోరమని ఆయన అభివర్ణించారు. సింగపూర్ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగరత్నంతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. తన రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించడం తనకు గర్వకారణంగా ఉందని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్ తమకు స్వాగతం పలికారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అందుకు సంబంధించిన ఫొటోలను సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అలాగే అసోం సీఎం హిమంత్ బిశ్వాస్‌తో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

# ప్రపంచంలో మానవ వనరుల కొరత

### అందుకు భారత్ వద్ద సమాధానం ఉంది

### భారత రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీలో చంద్రబాబు



అమరావతి,జనవరి19(శ్రీచక్ర) :ప్రపంచంలోని అనేక దేశాల్లో మానవ వనరుల కొరత ఉందని, ఆ కొరతకు భారత్‌లో సమాధానం లభిస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. స్విట్జర్లాండ్‌లో అక్కడి భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సీఎం భేటీ అయ్యారు. ఏపీ పాలసీల గురించి వివరించి.. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా సహకరించాలని మృదుల్‌కుమార్‌ను కోరారు. మానవ వనరుల కొరత తీర్చేందుకు భారత్‌లో యువత సిద్ధంగా ఉందన్నారు.ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. స్విట్జర్లాండ్‌లోని కంపెనీల వివరాలు, పెట్టుబడుల సాధన అవకాశాలపై చర్చించారు. స్విట్జర్లాండ్ ఫార్మా కంపెనీలు, వర్సిటీలు ఏపీకి సహకరించాలని లోకేశ్ కోరారు. వివిధ కంపెనీలతో ఏపీని కనెక్ట్ చేసేందుకు రాయబారి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కంపెనీలకు మానవ వనరులు అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందన్నారు. మరోవైపు సీఎం చంద్రబాబుతో ఈరోస్ ఇన్నోవేషన్ సంస్థ ఛైర్మన్ కిషోర్ భేటీ అయ్యారు. 'దావోస్ మ్యాన్' అంటూ చంద్రబాబును ఆయన కొనియాడారు.



# వారి పాలనంతా దోపిడే..

## వైసీపీపై మంత్రి ఫరూక్ ఫైర్

అమరావతి, జనవరి19(శ్రీచక్ర) వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఏపీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అమరావతి వేదికగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మీడియాతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో జగన్ రెడ్డి చేపట్టిన దుశ్చర్యలు, అక్రమాల వల్ల పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జగన్ హయాంలో అంతా కూడా దోపిడీ చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శలు చేశారు. సమస్య అంటూ తెలుగుదేశం పార్టీ గుమ్మం తొక్కిన వాటిల్లో 90 శాతం పిటిషన్లు జగన్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయని వెల్లడించారు. జగన్ రెడ్డి దానికి కూడా క్రెడిట్ కావాలంటాడేమో మరి అని ఎద్దేవా చేశారు. ఆయన ఫొటోలు పెట్టుకుంటే అది క్రెడిట్ ఎలా అవుతుందని సెటైర్లు గుప్పించారు. వైసీపీ పాలనలో ఒక్కటి కూడా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శలు చేశారు.



**దుష్ప్రచారం చేస్తున్నారు..** కూటమి ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన దానికి జగన్ రెడ్డిదే క్రెడిట్ అంటూ ప్రచారం చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. భోగాపురం ఎయిర్ పోర్టును వ్యతిరేకించిన జగన్ రెడ్డి.. ఇటీవల ట్రైయిల్ రన్ నేపథ్యంలో క్రెడిట్ నాదే అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. అధికారంలోకి రావడంతోనే ప్రజావేదికను కూల్చివేశారని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి హంద్రీనీవా నదికి చేసిందేంటి..? అని మంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. ఏమి చేసినందుకు జగన్ రెడ్డి క్రెడిట్ ఇవ్వాలో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రజల తరపున పోరాటాలు చేసినందుకు టీడీపీ నాయకుల మీద జగన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టించారని ఫైర్ అయ్యారు. దానికి సంబంధించిన క్రెడిట్ మాత్రం జగన్ రెడ్డికే ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

**గంటల తరబడి ప్రెస్‌మీట్లు..**

వారానికి ఒకసారి తాడేపల్లి ప్యాలెస్‌కి వస్తారని.. తన అనుకూల మీడియా ముందు నాలుగు గోడల మధ్య ఏదో గంటల తరబడి ప్రెస్ మీట్లు పెడతారని సెటైర్లు గుప్పించారు. మీడియా సమావేశం కాగానే వెంటనే బెంగళూరు వెళ్లిపోతారని.. అందుకే జగన్ రెడ్డిని కేరాఫ్ బెంగళూరు అనేదని దెప్పిపొడిచారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధాని అమరావతిని కనీసం 33 వేల ఎకరాల్లో నిర్మించాలని అనలేదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చేసరికి అదే అమరావతిపై ఇష్టానుసారంగా మాట్లాడి మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడారని దుయ్యట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు.

# బస్సుల కోసం ప్రయాణికుల అవస్థ

### అధికారులతో మాట్లాడిన మంత్రి మండిపల్లి




అమరావతి,జనవరి19(శ్రీచక్ర) : రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో విజయవాడ, విశాఖ వైపు బస్సులు లేవంటూ ప్రయాణికులు ఫిర్యాదు చేశారు. దీనిపై వచ్చిన వార్తలపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెంటనే స్పందించారు. డీపీటీఓతో ఫోన్‌లో మాట్లాడారు. విజయవాడ, విశాఖకు అదనపు బస్సులు ఏర్పాటు చేశామని అధికారులు వివరణ ఇచ్చారు. అదేవిధంగా ఆదివారం రాత్రి హైదరాబాద్‌కు వెళ్లిన బస్సులు తిరుగు ప్రయాణంలో ఉన్నట్లు తెలిపారు. సోమవారం 10 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. చుట్టుపక్కల డిపోల నుంచి బస్సులు తరలించి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ, విశాఖ, హైదరాబాద్ వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# ఏడాదిన్నరలో రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు


## ఏపీ ఐటీశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి



అమరావతి,జనవరి19 (శ్రీచక్ర) : తెలుగు వారు అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా ఉండాలని ఏపీ ఐటిశాఖ మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు. స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తున్న ఆయన జ్యూరిక్‌లో తెలుగు డయాస్పోరాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ..సముద్రాలు దాటి వచ్చినా మన సంప్రదాయాలు కొనసాగిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమానికి 20 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. ఈ సమావేశం కూటమి ప్రభుత్వానికి అదృష్టం లాంటిది. ఏడాదిన్నరలో ఏపీకి రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా 16 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. అభివృద్ధి, ఐటీ, క్వాంటమ్ అంటూ ఏపీని సీఎం చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు అని లోకేశ్ అన్నారు. అంతకుముందు మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద ఆయనకు ఎన్ఆర్ఐ తెదేపా నేతలు, ప్రవాసాంధ్రులు ఘనస్వాగతం పలికారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు లోకేశ్ అక్కడి నుంచి దావోస్‌కు వెళ్లనున్నారు. ఏపీని నమ్మకమైన గ్లోబల్ గమ్యంగా నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 90వ దశకంలోనే భారత్‌కు తొలి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్లలో సీఎం చంద్రబాబు ఒకరని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు.. బీజేపీ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో కీలక పరిణామం

న్యూఢిల్లీ, జనవరి 19(శ్రీచక్ర) : తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం కోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కుసుప్రీం ధర్మాసనం మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో రాష్ట్ర బీజేపీ సుప్రీం న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. గతంలో పెండింగ్‌లో ఉన్న కేసుతో బీజేపీ పిటిషన్‌ను కూడా జత చేసిన ధర్మాసనం.. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం.. మూడు నెలల్లోపు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించినప్ప టికీ.. ఆ ఆదేశాలను అమలు చేయలేదని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలని కోరుతూ తెలంగాణ బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిపిటిషన్ దాఖలు చేశారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. తాను ఇంకా కాంగ్రెస్‌లోనే ఉన్నానని చెప్పిన కామెంట్లనూ ఈ పిటిషన్‌లో పొందుపరిచారు. గత నవంబర్‌లోనే స్పీకర్‌కు సుప్రీం కోర్టు కంటెంప్ట్ నోటీసు జారీ చేసిన సంగతి తెలిసిందే.



# ఉన్నావ్ అత్యాచార కేసులో హైకోర్టు కీలక తీర్పు

ఢిల్లీ, జనవరి19(శ్రీచక్ర) : 2017లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో జరిగిన సంచలనాత్మక అత్యాచార కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దోషిగా తేలిన మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సెంగార్ వేసిన పిటిషన్ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. తనకు విధించిన పదేళ్ల జైలుశిక్షను నిలిపి వేయాలంటూ ఢిల్లీ హైకోర్టులో సెంగార్ పిటిషన్ వేశాడు. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన ఢిల్లీ న్యాయస్థానం.. ఆ పిటిషన్ను కొట్టివేసింది. 'రిలీఫ్ మంజూరు చేయడానికి నిందితుని తరపు న్యాయవాదులు ఎలాంటి కారణాలూ చూపలేదు. శిక్షను నిలిపివేయాలని కోరుతూ దాఖలు చేసిన వాజ్యాన్ని తిరస్కరిస్తున్నాం' అని జస్టిస్ రవీందర్ దుదేజా స్పష్టం చేశారు.ఉన్నావ్ బాధితురాలి తండ్రి మృతి కేసులో ట్రయల్ కోర్టు 2020 మార్చి 13న సెంగార్‌కు పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 లక్షల జరిమానా విధించింది. ఒక కుటుంబానికి ఆధారమైన వ్యక్తిని హతమార్చినందుకు దోషి విషయంలో ఎలాంటి సానుభూతీ చూపలేమని న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసులో కుల్దీప్ సెంగార్ సోదరుడు అతుల్ సింగ్ సెంగార్‌తో పాటు మరో ఐదుగురికీ పదేళ్ల జైలు శిక్ష విధించింది న్యాయస్థానం. సెంగార్ అండతో పోలీసులు.. బాధితురాలి తండ్రిని హింసించారు. విధించిన డిసెంబర్ 2019 నాటి తీర్పునకు వ్యతిరేకంగా.. అలాగే బాధితురాలి తండ్రి కేసులోనూ సెంగార్ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. అత్యాచార కేసులో తనపై విధించిన శిక్ష, తీర్పును సవాలు చేస్తూ దాఖలు చేసిన అప్పీల్ పెండింగ్‌లో ఉండటంతో 2025 డిసెంబర్ 23న హైకోర్టు సెంగార్ శిక్షను నిలిపివేసింది. దీన్ని సవాల్ చేస్తూ సీబీఐ స్పెషల్ లీవ్ పిటిషన్లు దాఖలు చేసింది. కుల్దీప్ బయటకు వస్తే కేసుపై ప్రభావం పడే అవకాశముందని సీబీఐ పేర్కొంది.



# నేతన్నలకు మరో గుడ్ న్యూస్.. రూ.1.67 కోట్లు విడుదల..

అమరావతి, జనవరి19 :ఏపీలో నేతన్నలకు కూటమి ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. చేనేతలకు సంబంధించి త్రిఫ్ట్ ఫండ్ నిధులను విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఏపీ మంత్రి సవిత మీడియాకు వెల్లడించారు. 2025-26కు సంబంధించి మొదటి విడత నిధులను విడుదల చేశామని పేర్కొన్నారు. 133 చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లు జమ చేశామని వెల్లడించారు. నిధుల విడుదలతో 5,726 నేతన్నలకు లబ్ధి చేకూరనుందని చెప్పుకొచ్చారు. సంక్రాంతి ముందు రూ.5 కోట్ల ఆప్కో బకాయిలు చెల్లించామని మంత్రి సవిత ప్రస్తావించారు. డిసెంబరులో రూ.2.42 కోట్ల బకాయిలను ఆప్కో చెల్లించిందని గుర్తుచేశారు

# సంపాదకీయం

## హిందూ పండుగలూ కలుషితం!

తెలుగు నేలపై ఆధ్యాత్మికత పేరుతో ఒక వింతైన ధోరణి కొనసాగుతోంది. దశాబ్దాలుగా సాగుతున్న మత మార్పిళ్లు ఇప్పుడు సరికొత్త వేషధారణను అద్దుకున్నాయి. ఒకప్పుడు నిశ్శబ్దంగా సాగే ఈ ప్రక్రియ, ఇప్పుడు అచ్చంగా హిందూ ధర్మంలోని ఆచారాలను కాపీ చేస్తూ సాగుతుండటం తీవ్ర చర్చకు దారితీస్తోంది. అటు క్రైస్తవం తన మూలాలను వదులుకుంటోందా, లేక ఇటు హిందూ సంప్రదాయాలను తనలో కలిపేసుకుని భ్రమకు గురి చేస్తోందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మత ప్రచారం కోసం హిందూ ధర్మ మూలాలను వాడుకోవడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. సాధారణంగా ఏ మతానికైనా కొన్ని ప్రత్యేక గుర్తులు, ఆచారాలు ఉంటాయి. కానీ ప్రస్తుతం క్రైస్తవ ప్రార్థనా మందిరాల్లో అభిషేకాలు చేయడం, కుంకుమలు దిద్దడం, వ్రతాలు నిర్వహించడం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. అంతటితో ఆగక, అయ్యప్ప స్వామి మాల లాగా ప్రత్యేక దీక్షలు పట్టడం, సంక్రాంతి పండుగ వేళ ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి హరిదాసుల వేషధారణతో వేడుకలు జరపడం వంటివి సాధారణమయ్యాయి. ఇది ఆయా మతాల సిద్ధాంతాలకు పూర్తిగా విరుద్ధమైనప్పటికీ, ప్రజలను ఆకర్షించడానికి ఇదొక వ్యూహంగా మారుతుండటం ఆందోళనకరం. బలవంతపు మత మార్పిళ్లు ఒక ఎత్తు అయితే, ఇటువంటి సంకరణం ద్వారా సామాన్య ప్రజలను గందరగోళానికి గురి చేయడం మరో ఎత్తు. ఎవరి మతాన్ని వారు ఇష్టపూర్వకగా అనుసరించడం రాజ్యాంగం కల్పించిన హక్కు. కానీ, ఒక మతంలోని గుర్తులను మరో మతం అరువు తెచ్చుకుని, తమ ఉనికిని కప్పిపుచ్చుకుంటూ మార్పిడిలను ప్రోత్సహించడం అనైతికమే. ఇది కేవలం ఆధ్యాత్మిక అంశం మాత్రమే కాదు, భవిష్యత్తులో సామాజిక అస్థిరతకు, సాంస్కృతిక విధ్వంసానికి దారితీసే ప్రమాదం ఉంది. ఓ రకంగా ఇది హిందూత్వంపై జరుగుతున్న దాడే అనుకోవచ్చు. ప్రజల నమ్మకాలను గౌరవించడం అంటే వారి మూలాలను చెరిపివేయడం కాదు. మతం మారిన వ్యక్తి తన పాత సంప్రదాయాలను వదులుకోలేకపోతే అది మానసిక స్థితిని ప్రతిబింబిస్తుంది, కానీ వ్యవస్థాకృతంగా పాస్టర్లు ఇలాంటి ప్రయోగాలు చేయడం వెనుక పెద్ద కుట్ర ఉందన్న విమర్శలు వస్తున్నాయి. మేడ్చల్ జిల్లాలోని నాగారంలో ఉన్న జ్యోతి డీ అడిక్షన్ రిహాబిలిటేషన్ సెంటర్ ను పరిశీలిస్తే.. ఇక్కడ చుట్టూ జనావాసాలు, మధ్యలో ఓ బూత్ బంగ్లాలాంటి భవనం.. చుట్టూ వ్యూకటర్స్.. ఈ భవనంలో ఏం జరుగుతుందో.. ఎవరికీ తెలిసే అవకాశం లేదు. కానీ ఇక్కడ సుమారు 40 మందికి పైగా మద్యానికి బానిసలైన వారికి చికిత్స జరుగుతోంది. చికిత్స అనేకంటే.. అక్రమ నిర్బంధం అని చెప్పాలి. మద్యానికి బానిసైన వ్యక్తిని అమాంతం నిర్బంధించి తీసుకువెళ్లడం ఇల్లీగల్ డీ అడిక్షన్ రీహాబిలిటేషన్ సెంటర్లలో ఒక పార్టు మాత్రమే. దీని కోసం ఆవారా.. గూండా గ్యాంగ్ లను ఉపయోగిస్తారు. చికిత్సలు అందించాలంటే వైద్య నిపుణులు, సైకియాట్రిస్టులు, సైకాలజిస్టులను నియమించాలి. ఒకరిద్దర్ని పెట్టుకొని మిగితా వారిని అర్హతలే లేకున్నా నడిపిస్తున్నారు. బాధితుల నుంచి ఒక్కో సెషన్ రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నారు. మద్యానికి బానిసైన వినాయక్ నగర్ కు చెందిన కృష్ణ (52)ను రెండు నెలల జ్యోతి డీ అడిక్షన్ సెంటర్ లో చికిత్స కోసం చేర్పిస్తే.. అందులో వంట మనిషి కయ్యుం ఆదివారం కృష్ణ పై విచక్షణారహితంగా దాడి చేసి చంపేయడం కలకలం రేపింది. తాగుడు మాన్పించే ఈ కేంద్రంలో వంట మనిషి కయ్యుం మద్యం తాగి వచ్చి ఆ మత్తులో చికిత్స పొందుతున్న బాధితులను కొడుతుంటారని వారు వాపోతున్నారు. బాధిత కుటుంబాల నుంచి రూ. లక్షల్లో ఫీజు వసూలు చేసి చిత్రహింసలకు గురి చేయడం.. ఇలాంటి కేంద్రాలు ఏఏ ప్రాంతాల్లో ఎన్ని ఉన్నాయో.. వైద్య ఆరోగ్యశాఖ వద్ద సమాచారం లేకపోవడం గమనార్హం. ఆల్కహాల్, మత్తుకు బానిసలైన వారి వల్ల వారికే కాదు.. కుటుంబానికి.. సమాజానికి కూడా నష్టం జరుగుతోంది. అసాంఘిక శక్తులుగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అందుకే ఇలాంటి వారిని మత్తు నుంచి బయటకు తీసుకువచ్చేందుకు.. డీ అడిక్షన్ రీహాబిలిటేషన్ సెంటర్లలో వీరికి ట్రీట్మెంట్ చేస్తారు. అయితే మత్తుకు బానిసైన వారిని ఒక్కసారిగా ఆ అలవాటు నుంచి దూరం చేస్తే.. మానసిక సమస్యలకు దారి తీస్తుంది. కాళ్లు, చేతులు, వణుకుతుండడం.. ప్రేలాపనలు.. పిచ్చిగా ప్రవర్తించడం వంటివి చేస్తుంటారు. వీరికి తొలుత డీటాక్సిఫికేషన్ చికిత్స అందించాలి. యాంటి క్రేవింగ్ మందులు అందిస్తూ.. కౌన్సిలింగ్, మోటివేషన్ థెరపీ అందించాలి. డీ అడిక్షన్ రీహాబిలిటేషన్ కేంద్రాల్లో చికిత్స పేరుతో బలవంతంగా మత మార్పిడిలకు పాల్పడుతున్నారని జ్యోతి సెంటర్ లో చికిత్స పొందుతున్న బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు ఓ మతానికి చెందిన గ్రంథం చదవాలని, ఆ మతానికి చెందిన పాటలు పాడాలనితీవ్ర ఒత్తిడి తెస్తున్నారని వాపోతున్నారు. ఒకవేళ డైలీ గ్రంథం, పాటలు పాడని వారిఅకారణంగాదాడులు చేస్తుంటా రని, భోజనం కూడా పెట్టరని వారు పేర్కొంటున్నారు ఆధ్యాత్మికత అనేది ఆత్మకు శాంతిని ఇవ్వాలి కానీ, ఇలాంటి వింత పోకడలతో సమాజంలో విభజన తీసుకురాకూడదు. ఇప్పటికైనా మేధావులు, మత పెద్దలు దీనిపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. భక్తికి, ఆకర్షించే ప్రలోభాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించకపోతే మన సంస్కృతి మసకబారే ప్రమాదం ఉంది.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, జనవరి 19 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని మా అమ్మ కు బ్రెయిన్ క్యాన్సర్ పరీక్షల కొరకు తిరుపతికి వెళ్ళి కర్నూలుకి రైలు లో వస్తుంటే పరిచయం చేసుకుని ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ లో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఆదోని, శ్రీనివాస నగర్ శెట్టి గుడి దగ్గర ఉన్న ఉపేంద్ర ఏ శివ రూ. 40 లక్షలు తీసుకొని మోసం చేశాడని చర్యలు తీసుకోవాలని కర్నూలు, కల్లూరు మండలం, హేమలత నగర్ కు చెందిన ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఎస్. లింగం దిన్నె దగ్గర ఉన్న మా పొలంలో పొలం పనులు చేసుకునేటప్పుడు అటు వైపు వెళ్ళే చాకలి చిన్న దస్తగిరి కుమారులు మధు, ఈశ్వరయ్య, మల్లికార్జునలు అసభ్యకర మాటాలతో దుర్భాషలాడుతున్నారని చర్యలు తీసుకోవాలని కోడుమూరు మండలం, వర్కూరు గ్రామం కు చెందిన చాకలి జయలక్ష్మి ఫిర్యాదు చేశారు. అనంతపురం కియా షోరూంలో పని చేస్తున్న స్నేహితుడు ద్వారా పరిచయమైన ఒంగోలుకు చెందిన అశోక్ బెంగుళూరు ఐటి సాఫ్ట్ వేర్ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 4 లక్షల 22 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు మండలం , దూపాడు గ్రామం కు చెందిన సుల్తాన్ ఫిర్యాదు చేశారు. డబ్బులు అవసరమై 9 తులాల బంగారం తాకట్టు పెట్టాము. తాకట్టు పెట్టిన బంగారం ను తీసుకున్న మహిళా ఉద్యోగిని తిరిగి ఇవ్వకుండా మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని చర్యలు తీసుకోవాలని కర్నూలుకు చెందిన అరుణ ఫిర్యాదు చేశారు. ఇంటర్ చదివేటప్పుడు ప్రేమించుకుని ప్రేమ వివాహం చేసుకున్నాము. కొద్ది రోజుల తర్వాత నా భర్త తొగట శివ నాగేంద్ర నన్ను మోసం చేసి వెళ్ళి పోయాడని నా భర్త పై చర్యలు తీసుకోవాలని కర్నూలు కు చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు. సోషల్ వేల్ఫేర్ స్కూల్ లో బ్యూటిషియన్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి అనంతపురం కు చెందిన మహేష్, రమేష్ లు రూ. 2 లక్షలు తీసుకొని మోసం చేశారని కర్నూలుకు చెందిన తేజేశ్వని ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్, రామకృష్ణ, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

# హరిహర క్షేత్రంలో ధ్వజారోహణతో బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్









కర్నూలు, జనవరి 19 (శ్రీచక్ర): నగరంలోని సంకల్బాగ్ లో ఉన్న హరిహర క్షేత్రంలో శ్రీ భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ధ్వజారోహణ సోమవారం చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన సతీమణి టీజీ రాజ్యలక్ష్మి, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సతీమణి శిల్ప గార్లతో కలిసి నూతనంగా నిర్మించిన యాగశాలను ప్రారంభించారు. టీజీ వెంకటేష్ మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం టీజీవి ట్రస్ట్, బ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్టు తెలిపారు. అప్పటి నుంచి కూడా ఎంతో నియమ, నిష్ఠలతో తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన విధంగా పూజలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. పవిత్ర తుంగభద్రా నది తీరాన వెలసిన ఈ క్షేత్రంలో తిరుమలలో జరిగే విధంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని తలపెట్టి గత 20 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు టీజీ తెలిపారు. కర్నూలు ప్రజల పుణ్యఫలం, నియమ నిష్ఠలతో బ్రాహ్మణులు నిర్వహిస్తున్న పూజల ఫలితాల వలన ప్రతి బ్రహ్మోత్సవం ప్రారంభోత్సవం రోజున, అలాగే చివరి రోజు ఆయన చక్రస్నానం రోజున గరుడ పక్షి వచ్చి స్వామివారి ఆలయం చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి వెళ్లడం అనేది ఎంతో అద్భుత విషయమని అన్నారు. అలాగే చక్రస్నానం రోజున కూడా నదికి స్వామివారిని తీసుకు వెళ్లినప్పుడు విగ్రహం తేలికగా ఉండి, చక్రస్నానం అయిన తర్వాత తిరిగి తీసుకు వచ్చేటప్పుడు విగ్రహం ఎంతో బరువు పెరుగుతుందని టీజీ వెంకటేష్ తెలిపారు. ఎంతో మహిమ ఉంటేనే ఇలా జరుగుతుందని ఆయన అన్నారు. పది రోజులపాటు ఎంతో సంప్రదాయబద్ధంగా జరిగే బ్రహ్మోత్సవాల్లో కర్నూల్ నగర ప్రజలే కాకుండా, చుట్టుపక్కల వారు కూడా పాల్గొని స్వామివారి కృపను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు దుర్గాప్రసాద్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# 'పన్ను చెల్లింపు బాధ్యతగా భావించండి

### నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ
### 12 మంది మొండి బకాయిదారుల ఆస్తులు సీజ్






కర్నూలు, జనవరి 19 (శ్రీచక్ర): నగరపాలక సంస్థకు పన్ను చెల్లించడం భారంగా కాకుండా బాధ్యతగా భావించాలని అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ మొండి బకాయిదారులకు సూచించారు. సోమవారం నగర వ్యాప్తంగా ఆస్తి పన్ను వసూళ్లను ముమ్మరం చేశారు. 12 మంది మొండి బకాయిదారుల ఆస్తులను సీజ్ చేశారు. స్టేడియం రోడ్డులో ఉన్న కర్నూలు క్లబ్‌కు సంబంధించి రూ.7.25 లక్షల బకాయిలు ఉండటంతో ఆ వాణిజ్య సముదాయాన్ని సీజ్ చేశారు. బకాయిలు చెల్లించిన అనంతరం తిరిగి తాళాలు అప్పగించారు. గాంధీనగర్ బిషప్ చర్చి వెనుక నివాసం ఉంటున్న వి.ప్రభుదాస్ అనే బకాయిదారుడు రూ.2.12 లక్షల ఆస్తి పన్నును ఎనిమిదేళ్లుగా చెల్లించకపోవడంతో ట్యాప్ కనెక్షన్ తొలగించారు. వెంకటరమణ కాలనీలోని ఓ వాణిజ్య సముదాయాన్ని సీజ్ చేయడానికి వెళ్లగా, సంబంధిత నిర్వాహకులు వెంటనే రూ.4 లక్షలు చెల్లించారు. మిగిలిన బకాయిలను త్వరలో చెల్లిస్తామని వ్రాతపూర్వక హామీ ఇచ్చారు. బస్టాండ్ పరిసరాల్లో మూడు దుకాణాలు, చెక్‌పోస్ట్ సమీపంలో ఒక దుకాణం, బిర్లా కాంపౌండ్‌లో మరో దుకాణాన్ని అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ కాలువల నిర్మాణం, పార్కుల నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు వంటి నగరపాలక సేవలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందించాలంటే వంద శాతం బకాయిలు సకాలంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. కొందరు పన్నులు చెల్లించకుండా ఇతరులు చెల్లించిన పన్నులతో నగరపాలక సేవలు పొందాలనుకోవడం సమంజసం కాదన్నారు. ప్రతి పౌరుడు పన్ను చెల్లింపును బాధ్యతగా భావించినప్పుడే నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మొండి బకాయిల వసూళ్ల కోసం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రతిరోజూ కొనసాగిస్తామని, అగ్ర మొండి బకాయిదారుల ఆస్తులను జప్తు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఆర్వోలు జునైద్, వాజీద్, స్వర్ణలత, ఆర్‌ఐలు భార్గవ్, తిప్పన్న, శ్రీకాంత్, ఏఆర్‌ఐలు, అడ్మిన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశు అంబులెన్స్ సేవ వాహనాన్ని ప్రారంభించిన టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్రరెడ్డి




మంత్రాలయం , జనవరి 19, (శ్రీచక్ర) : ఉచిత పశు అంబులెన్స్ సేవ వాహనం ద్వారా పశు పోషక రైతులకు సులభంగా సేవలు అందించడం జరుగుతుందని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని తెదేపా కార్యాలయం లో మంత్రాలయం , పెద్దకడబూర్ మండలాలకు కొత్త మంజూ రైన ఉచిత పశు అంబులెన్స్ సేవ వాహనానికి పూజలు చేసి అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులను దృష్టిలో ఉంచుకొని ఉచిత పశు అంబులెన్స్ సేవ ద్వారా రైతులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత సేవల ద్వారా పశువులకు తక్షణ వైద్యసహాయం అందుతుందని హర్షం వ్యక్తం చేశారు. రెండు మండలాల్లో పశుపోషక రైతులకు మరింత సులభంగా సేవలు అందించేం దుకు 1962 ఉచిత పశు అంబులెన్స్ సేవలను 104 తరహాలో ఫిక్స్‌డ్ షెడ్యూల్ లెవల్‌లో అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఏడి వెంకటసుబ్బయ్య, రాములు నాయక్, డిఆర్ సంతోష్, అంబులెన్సు డాక్టర్స్ సుమ, జయలక్ష్మి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పశుపోషక రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను అన్నీ విధాలుగా అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



వరదయ్యపాలెం జనవరి 19(శ్రీ చక్ర) నారాయణవనం లో రెండు పాఠశాలల్లో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం మెగా జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరణఅగ్ని ప్రమాద బాధితుడు కాటాయ్య ను అన్నీ విధాలుగా ఆదుకుంటాంప్రభుత్వ పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. సోమవారం ఉదయం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నారాయణవనం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల కు చేరుకొని నూతనంగా నిర్మించిన మినీ ఆడిటోరియం, ఫ్లోరింగ్ పనుల ప్రారంభోత్సవం చేశారుతదుపరి నారాయణవనం తమిళ మీడియం పాఠశాలకు ఎమ్మెల్యే చేరుకొని నూతనంగా నిర్మించిన ఫ్లోరింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పన ద్వారా విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం తో పాటు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తామన్నారు. మంత్రి నారా లోకేష్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉంటూ సర్కారు బడుల అభివృద్ధికి అన్నీ విధాలుగా కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులు కూడా చక్కగా చదువుకోవాలని తద్వారా మీ కుటుంబాలు అభివృద్ధి తో పాటు దేశ అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే ఆదిమూలం సూచించారుచివరగా స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్లు ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆవిష్కరించారు

# యోగి వేమన జయంతి సందర్భంగా యోగి వేమన విగ్రహావిష్కరణ

## పీజీ ఆర్ ఎస్ అర్జీలను గడువులోపు సంతృప్త స్థాయి లో పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు, జనవరి 19 (శ్రీచక్ర): పీజీఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు సంతృప్త స్థాయి లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ ? పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలు పెండింగ్ లేకుండా సంతృప్త స్థాయి లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు లచే రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో అర్జీలను నాణ్యంగా పరిష్కరించేందుకు అన్ని శాఖలు త్వరితగతిన కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎట్ టు వ్యూ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను చూడాలని, అర్జీదారులతో మాట్లాడి, సమస్యను నాణ్యత తో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్,జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి , జిల్లా అధికారులు పాల్గొన్నారు

## మంత్రాలయం... రాఘువేంద్ర పురంలో చోరీ



మంత్రాలయం , జనవరి 19,(శ్రీచక్ర) :మండల కేంద్రమైన మంత్రాలయంలోని రాఘవేంద్ర పురంలో చేరీ జరిగింది. సోమవారం ఎస్సై మల్లికార్జున తెలిపిన వివరాల ప్రకారం రాఘవేంద్ర పురం కాలనీలో నరసింహయ్య శెట్టి, తిమ్మయ్య, శ్రీ రామ్ ల ఇంటికి తాళం వేసి వెళ్ళారు. దీనిని గమనించిన దొంగలు ఎవరు లేని సమయంలో ఇళ్ల లోకి చొరబడి చోరీ చేశారని తెలిపారు. ఇందులో భాగంగా ఇంట్లో ఉన్న విలువైన పట్టు చీరలు రెండు బంగారు ఉంగరాలు పల్సర్ బైక్ లను దొంగలించినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి క్లూస్ టీం ద్వారా ఆనవాలను సేకరించినట్లు ఎస్సై మల్లికార్జున తెలిపారు.

## శ్రీ మఠంలో సీఎం చంద్రబాబు నాయుడి వ్యక్తిగత వైద్యులు



మంత్రాలయం, జనవరి 19(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాల యం రాఘవేంద్రస్వామి దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి వ్యక్తిగత వైద్యులు గురురాజ్ రావు సోమవారం వచ్చారు. వీరికి టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడు , కర్నూలు జిల్లా మాజీ టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి , మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి , మండలాధ్యక్షులు పన్నగా వెంకటేష్ స్వామి ,యువ నాయకులు రాకేషరెడ్డిలు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని పూజలు చేసి ,మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనా న్ని దర్శించుకున్నారు. వారికి పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం ఫల మంత్రాక్షితలు , రాఘవేంద్ర స్వామి మెమోం టో ఇచ్చి ఆశీర్వదిం చారు. వారి వెంట పెద్దకడబూర్ మండల సీనియర్ టీడీపీ నాయకులు నరవ రమాకాంత్ రెడ్డి , టీడీపీ నాయకులు బసలదొడ్డి ఈరన్న ,బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్నధ్ రెడ్డి , పల్లపాడు రామిరెడ్డి , టీడీపీ టౌన్ అధ్యక్షులు వరదరాజు , మంచాలసొసైటీ డైరెక్టర్ డిసి తిమ్మప్ప , బిసి జనరల్ సెక్రటరీ వట్టెప్ప నరసింహ విజయరామిరెడ్డి , సొసైటీ డైరెక్టర్ లు రాగన్న సురేష్ నాయు డు, సతీష్ నాయదు ,పవన్,రఘు,శివ, తదితరులు ఉన్నారు.









కర్నూలు, జనవరి 19 (శ్రీచక్ర): శ్రీ యోగి వేమన జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించినట్లు ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిర్రు ప్రతాపరెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం యోగి వేమన జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని మద్దూర్ నగర్‌లో తెలుగు తోటలో శ్రీ యోగి వేమన విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు పల్లె శ్రీధర్ రెడ్డి ? కొండా వెంకటేశ్వర రెడ్డి దంపతుల చేతుల మీదుగా శ్రీ యోగి వేమన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యురాలు కోట్ల సుజాతమ్మ, పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు మాజీ శాసనసభ్యులు ఎస్.వి. మోహన్ రెడ్డి, పత్తికొండ మాజీ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవి పాల్గొని యోగి వేమన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే కర్నూలు నగరానికి చెందిన ప్రముఖ విద్యావేత్త కేవీ సుబ్బారెడ్డి, ప్రముఖ వైద్య నిపుణులు డా. కేజీ గోవింద రెడ్డి, విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయి రెడ్డి, ఎన్జీవో అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వెంగల రెడ్డి, పుల్యాల నాగిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ నరవ రమాకాంత్ రెడ్డి, బీజేపీ నాయకులు బీవీ సుబ్బారెడ్డి, సునీల్ రెడ్డి, అలాగే ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు తూముకుంట ప్రతాపరెడ్డి, హేమలత రెడ్డి, జిల్లా నాయకులు సిద్ధం రాజారెడ్డి, జగన్నాథ రెడ్డి, సంజీవ రెడ్డి, ధారా హరినాథ్ రెడ్డి, నగర అధ్యక్షులు రజనీకాంత్ రెడ్డి, పులిచర్ల శ్రీనివాస్ రెడ్డి, దేవలము కాటి శ్రీనివాస్ రెడ్డి,సాయినాథ్ రెడ్డి, శివారెడ్డి మరియు స్థానిక రెడ్డి సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం నందు ప్రారంభం కానున్న తితిదే ధార్మిక కార్యక్రమాలు

### తి.తి.దే. డాక్టర్ మల్లు వేంకట రెడ్డి





నందికొట్కూరు, జనవరి 19 (శ్రీచక్ర): పవిత్ర మాఘమాసాన్ని పురస్కరించుకొని నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ సూర్యనా రాయణ స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి మరియు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం నుండి శుక్రవారం వరకు ప్రతిరోజు స్థానిక భక్త సమాజంచే భజనలు, ఆదిత్యహృదయం పారాయణం, తెలుగు పండితులు మరియు ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డిచే శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు విరివిగా పాల్గొనగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నాగభూషణ శర్మ, స్కాలర్స్ పాఠశాల కరెస్పాండెంట్ కాళ్ళూరి లక్ష్మి, ధార్మిక సంస్థల ప్రతినిధులు అల్వాల బాలయ్య, జి.భాస్కర రెడ్డి, బి. రమణ రెడ్డి, శెట్టి రవీంద్ర ప్రసాద్, బి.సురేశ్, కాంతారెడ్డి, మోహన్ రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ. శివశంకర రెడ్డి, శ్రీ సుధా విద్యాసంస్థల అధినేత సుధాకర రెడ్డితో పాటు ఆదిత్య హృదయం పారాయణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిజిఆర్‌యస్‌కి 24 అర్జీలు



కర్నూలు, జనవరి 19 (శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పీజిఆర్‌యస్‌కి 24 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ జె.రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, సూపరింటెండెంట్ సుబ్బన్న, టిడ్కో అధికారి డాక్టర్ పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యోగి వేమన బోధనలు సమాజానికి దిశానిర్దేశాలు , దిక్సూచి లాంటివి జీవన సత్యాలను బోధించిన ప్రజా కవి వేమన:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

కర్నూలు, జనవరి 19 (శ్రీచక్ర): యోగి వేమన బోధనలు సమాజానికి దిశానిర్దేశం చేసేవి అని , ఆయన పద్యాలు నేటి ఆధునిక సమాజానికి వర్తిస్తాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో యోగి వేమన జయంతిని సి.ఇ.ఓ. సెట్కూర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ తదితరులు యోగి వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ యోగి వేమన 17వ శతాబ్దానికి చెందిన మహనీయుడని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాలో జన్మించారని తెలిపారు. తెలుగు సాహితీ వనంలో యోగి వేమన ఒక ధ్రువతార వంటివారని, ఆయన కేవలం కవి మాత్రమే కాకుండా గొప్ప తత్వవేత్త, సామాజిక సంస్కర్త, ప్రజా కవి అని కొనియాడారు. యోగి వేమన బోధనలు సమాజానికి దిశానిర్దేశాలు అని సమాజంలో ఉన్న కులవ్యవస్థ, మూఢనమ్మకాలు, అజ్ఞానం వంటి కుళ్లను నిర్మూలించేందుకు తన పద్యాలను ఆయుధంగా మలుచుకున్న మహానుభావుడు యోగి వేమన అని తెలిపారు. పామరుడికీ సులభంగా అర్థమయ్యే వాడుక భాషలో లోతైన జీవన సత్యాలను బోధించిన ప్రజా కవి వేమన అని పేర్కొన్నారు. నైతిక విలువలు, సత్యం, ధర్మం, నిజాయితీ వంటి గుణాలే మనిషికి నిజమైన అలంకారాలని వేమన తన పద్యాల ద్వారా బోధించారని యోగి వేమన ఆలోచనలు సమాజానికి దిక్సూచి లాంటివి అన్నారు. వేమన కులగర్వాన్ని ఎండగట్టారని, బాహ్య ఆచారాల కంటే అంతఃశుద్ధి ముఖ్యమని చెప్పి మూఢనమ్మకాలను ఖండించారని వివరించారు. ఆత్మజ్ఞానం ద్వారా మనిషి తనను తాను తెలుసుకోవడమే పరమార్థమని, యోగసాధన ద్వారా మోక్షం సాధ్యమని వేమన బోధించారని కలెక్టర్ తెలిపారు. తన పద్యాల ద్వారా సమాజంలో చైతన్యం నింపి, పేదలు





మరియు అణగారిన వర్గాల పక్షాన నిలబడి సమానత్వ భావనను వ్యాప్తి చేశారని పేర్కొన్నారు. వేమన తన భావాలను వ్యక్తపరచేందుకు "ఆటవెలది" చందస్సును వినియోగించారని, ప్రతి పద్యం చివర "విశ్వదాభిరామ వినుర వేమ" అనే మకుటం ఉండేదని తెలిపారు. క్లిష్టమైన గ్రాంథిక భాషను కాకుండా సామాన్య ప్రజలకు చేరువయ్యే వాడుక భాషను ఉపయోగించి తన పద్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లారని అన్నారు. యోగి వేమన పద్యాల గొప్పతనాన్ని గుర్తించి వాటిని సేకరించి, ఆంగ్ల భాషలోకి అనువదించి ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత బ్రిటిష్ ప్రభుత్వ కలెక్టర్ సి.పీ. బ్రౌన్‌కు దక్కుతుందని తెలిపారు. దీని ద్వారా వేమన కీర్తి అంతర్జాతీయ స్థాయికి చేరిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సి.ఇ.ఓ సెట్కూరు వేణు గోపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 19న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా యోగి వేమన జయంతిని నిర్వహిస్తుందని, ఈ సందర్భంగా పద్యపఠనం, సాహిత్య చర్చల ద్వారా యువతకు నైతిక విలువలు, జీవన సూత్రాలు బోధిస్తున్నట్లు తెలిపారు. భాష ఉన్నంతకాలం, సమాజంలో నైతికత అవసరమైనంతకాలం యోగి వేమన పద్యాలు సజీవంగా నిలుస్తాయని, ఆయన ఒక మహాయోగి, ప్రజా కవి, తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ , డిఆర్ఓ వెంకటనారాయణమ్మ హౌసింగ్ పీడీ చిరంజీవి మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ యుగపురుషుడు: డాక్టర్ చప్పిడి.

సంక్షేమ పథకాలకు ఆద్యుడు.
తెలుగు జాతి ఆత్మగౌరవానికి ఆయన ప్రతీక




రామచంద్రపురం, జనవరి 19( శ్రీచక్ర)పేదప్రజల పాలిట దేవునిగా, రాజకీయ నాయకులకు దార్శనికుడు నాయకుడుగా రాజకీయాల్లో ప్రజాపాలనకు నాంది పలికిన యుగపురుషుడు ,తెలుగు వెలుగు మన అన్న ఎన్టీఆర్ అని పేద ప్రజల గుండెచప్పుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు అని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక రూరల్ పార్టీ కార్యాలయంలో దివంగత నందమూరి తారక రామారావు 30వ వర్థంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుగా భావించి పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి కాగలిగారని ఆనాడు రాముడిగా కృష్ణుడిగా భగవంతుడు అంటే నందమూరి తారకరామారావు రూపంలోనే చూసిన ప్రజలు ఎప్పుడూ ఆయన్ని దైవంగా ఆరాధించేవారురని పేర్కొన్నారు కంచి పీఠాధిపతి ఈయనకు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ అనే బిరుదులు కూడా ప్రధానం చేయడం జరిగిందని గుర్తు చేశారు. పేదవాడికి పట్టెడన్నం గూడు శ్రామికుల శ్రేయస్సు రైతు శ్రేయస్సు సమాజ శ్రేయస్సు ధ్యేయంగా ముందుకు వెళ్లి ఆయన పరిపాలన తెలుగుజాతి కీర్తి దశదిశల వ్యాపింప చేసిన మహానుభావుడని డాక్టర్ చప్పిడి పేర్కొన్నారు .ఈ సందర్భంగా రమణయ్యపేట ఆదర్శ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం చేసారు. అదే బాటలో పార్టీని సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి చంద్రబాబు నాయుడు , పవన్, లోకేష్ మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నందుకు వారికి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవ్ వెంకటేశ్వరరావు కోన వెంకటలక్ష్మి బాబి శ్రీరామ్ నాగమణి భవాని అను కొప్పిశెట్టి నాగబాబు పిల్లి శ్రీధర్ తదితరులు పాల్గొని ఘనమైన నివాళి అన్న నందమూరి తారక రామారావుకి ఇచ్చారు.

## సత్యవేడు నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి



వరదయ్యపాలెం జనవరి 19(శ్రీ చక్ర)సత్యవేడు నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.సోమవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని ఈ మేరకు జిల్లా పాలనాధికారికి వినతి పత్రం సమర్పించారు.తన వినతులకు కలెక్టర్ సానుకూలంగా ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

## మోడరన్ హైస్కూల్ 2016 టెన్త్ బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం


హైస్కూల్ నందు సందడి చేసిన పూర్వపు విద్యార్థులు




రామచంద్రపురం, జనవరి 19( శ్రీచక్ర)శ్రీమతి గోలి మంగాదేవి మోడరన్ హైస్కూల్ నందు 2016 లో టెన్త్ చదువుకున్న విద్యార్థి బృందం ఆదివారం మోడరన్ హైస్కూల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఒకరితో ఒకరు ఆత్మీయంగా ముచ్చడించు కున్నారు.వీరు చదువుకున్న క్లాస్ రూమ్ లందు కూర్చుని గత స్మృతులను గుర్తుకు తెచ్చుకుని పూర్వపు విద్యార్థుల మాదిరిగా మారిపోయారు. ప్రస్తుతం మాలో చాలామంది,విదేశాల్లో హైదరాబాద్, బెంగుళూరు తదితర మెట్రోపాలిటన్ సిటీలలో ఉద్యోగాలు చేస్తున్నట్లు వీరు పేర్కొన్నారు. మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావుతో పాటు తమకు హైస్కూల్ నందు విద్యాబుద్ధులు నేర్పిన హెడ్మాస్టర్ ఎం. చిట్టిబాబు. ఇంగ్లీష్ టీచర్ సి. హెచ్. శ్రీనివాస్, ఫిజిక్స్ టీచర్ సి.హెచ్. శివఅమ్మిరాజు, హాస్టల్ వార్డెన్ కె. శ్రీను తదితరులను విద్యార్థులు ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూశ2016 నాటి టెన్త్ బ్యాచ్ మోడరన్ విద్యాసంస్థలలో ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలవడం ఆనందంగా ఉ ందన్నారు. ప్రతి విద్యార్థిని ఆయన పేరుపేరునా పలకరించి ఆత్మీయంగా ముచ్చటించారు. బిగ్ బాస్ విజేత కళ్యాణ్ పడాల ఈ బ్యాచ్ స్టూడెంటేనని రావు రావు గుర్తు చేసుకున్నారు.ఈ బ్యాచ్ విద్యార్థులందరూ భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థాయికి చేరాలని రావు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.మోడరన్ జూనియర్ కాలేజీ అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతటి ఉన్నత స్థానానికి చేరినప్పటికీ మూలాలు మర్చిపోకుండా మోడరన్ ప్రాంగణం నందు ఆత్మీయ సమ్మేళనం పేరుతో 2016 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు అందరూ మరలా కలవడం అభినందనీయమన్నారు.ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుతో మోడరన్ విద్యాసంస్థల్లో సందడి నెలకొంది.

## పేదల గృహ నిర్మాణ పథకంలో భారీస్థాయిలో అక్రమాలు

**లబ్ధిదారుల నుండి కోటి 22 లక్షల 93 వేలు వసూలు**
**కాంట్రాక్టర్లపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలి**
**విచారణ చేపట్టి లబ్ది దారులకు న్యాయం చేయాలి**
**రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ డిమాండ్**

రామచంద్రపురం , జనవరి 19(శ్రీచక్ర)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం రామచంద్రపురం పట్టణ పురపాలక సంఘ పరిధిలో పేదల గృహ నిర్మాణ పథకం అమలులో భారీస్థాయిలో అక్రమాలు చోటు చేసుకున్నాయని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఆరోపించారు.ఈమేరకు సోమవారం రామచంద్రపురం వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రపురంలో మున్సిపల్ పరిధిలో నివసించే గృహ నిర్మాణ లబ్ధిదారులకు, గత వైసిపి ప్రభుత్వం హయాంలో పట్టణానికి దూరంగా ఉన్న వెల్ల ఉండూరు, హసన్‌బాధ, వెల్లసావరం తదితర గ్రామాలలో ఇండ్ల స్థలాలు కేటాయించడం జరిగింది అనే విషయం వాస్తవమేకదా అని ఆయన ప్రశ్నించారు.ఇదే సమయంలో గృహ నిర్మాణం పేరుతో లబ్ధిదారుల నుండి మెప్మా అధికారులు కాంట్రాక్టర్లకు భారీ మొత్తాలు వసూలు చేశారని బోస్ తెలిపారు.ఇందులో బాగంగాబి. వెంకటరమణ అనే కాంట్రాక్టర్‌కు రూ. 86,63,000 రూపాయలు, కాంట్రాక్టర్ కె.శ్రీనివాస్ కి రూ. 14,80,000 రూపాయలు, షేర్ వాల్ టెక్నాలజీ సంస్థకు రూ. 21,50,000 రూపాయలు మొత్తం కలిపి రూ.కోటి 22లక్షల ,93, వేల రూపాయలు లబ్ధిదారుల నుండి వసూలు చేసినప్పటికీ, ఇప్పటివరకు గృహ నిర్మాణాలు ప్రారంభం కాకపోవడం అత్యంత దారుణమని విమర్శించారు.పేదల కష్టార్జిత డబ్బును ఇలా వసూలు చేసి, ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టకపోవడం ప్రభుత్వ అధికారుల వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ గాని , మెప్మాఅధికారులు గాని ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని బోసు ఈ సందర్భంగా మండిపడ్డారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన అధికారులు ,కాంట్రాక్టర్లపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు న్యాయం జరిగే వరకు తాము ఈ అంశాన్ని వదిలిపెట్టేది లేదని ఈసంధర్భంగా స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ఈనెల 21వ తేదీన జరగనున్న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఈ అంశంపై జిల్లా కలెక్టర్ లేదా మెప్మా అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాల్సిందేనని పిల్లి సుభాష్ చంద్రబోస్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమం

మార్కాపురం జనవరి 19 (శ్రీ చక్ర/)మార్కాపురం రాష్ట్రవ్యాప్తంగా బిజెపి పార్టీ నిర్వహిస్తున్నటువంటి జనతా వారధి కార్యక్రమాన్ని బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు మార్కాపురం ఎర్రగొండపాలెం దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ తంగిరాల అశోక్ రెడ్డి గారి అధ్యక్షతన మార్కాపురంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి కలెక్టర్ వారి కార్యాలయం దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది సామాజిక అంశాల పైన అదే విధంగా వ్యక్తుల యొక్క సమస్యలను పరిష్కరించుకునే తరుణంలో ఎదురయ్యే సమస్యలకు బిజెపి పార్టీ ప్రజల తరఫున జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజల యొక్క సమస్యల పరిష్కార దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ యొక్క సమస్యలను భారతీయ జనతా పార్టీ దృష్టికి తెచ్చిన యెడల వారికి ఆ సమస్య పరిష్కార దిశగా అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల యొక్క సమస్యలు పరిష్కారం దొరికే విధంగా చేయడమే జనత వారిది కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రజలకు ప్రభుత్వం చేరువడంలో ఏ సమస్య తలెత్తకుండా ప్రజలకు అన్ని విధాలుగా సహకరించడమే దీని యొక్క ముఖ్య లక్ష్యం అని తంగిరాల అశోక్ రెడ్డి గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు గిద్దలూరు కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ జేవి నారాయణ గారు, జిల్లా కార్యదర్శి మద్దెల లక్ష్మీ గారు మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబానా గారు సీనియర్ నాయకులు చిన్నయ్య గారు,వీర రాఘవ రెడ్డి గారు, డాక్టర్ కిరణ్ కుమార్ గారు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాంజి యాదవ్ గారు జిల్లా కార్యవర్గ సభ్యులు రామేశ్వర్ రెడ్డి గారు ఎలగపాటి పోలయ్య గారు మార్కాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి సతీష్ గారు పుల్లల చెరువు మండల అధ్యక్షులు యోగేశ్వర్ గారు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## జెపి ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమం



మార్కాపురం జనవరి 19 (శ్రీ చక్ర/)మార్కాపురం రాష్ట్రవ్యాప్తంగా బిజెపి పార్టీ నిర్వహిస్తున్నటువంటి జనతా వారధి కార్యక్రమాన్ని బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు మార్కాపురం ఎర్రగొండపాలెం దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ తంగిరాల అశోక్ రెడ్డి గారి అధ్యక్షతన మార్కాపురంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి కలెక్టర్ వారి కార్యాలయం దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది సామాజిక అంశాల పైన అదే విధంగా వ్యక్తుల యొక్క సమస్యలను పరిష్కరించుకునే తరుణంలో ఎదురయ్యే సమస్యలకు బిజెపి పార్టీ ప్రజల తరఫున జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజల యొక్క సమస్యల పరిష్కార దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ యొక్క సమస్యలను భారతీయ జనతా పార్టీ దృష్టికి తెచ్చిన యెడల వారికి ఆ సమస్య పరిష్కార దిశగా అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల యొక్క సమస్యలు పరిష్కారం దొరికే విధంగా చేయడమే జనత వారిది కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రజలకు ప్రభుత్వం చేరువడంలో ఏ సమస్య తలెత్తకుండా ప్రజలకు అన్ని విధాలుగా సహకరించడమే దీని యొక్క ముఖ్య లక్ష్యం అని తంగిరాల అశోక్ రెడ్డి గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు గిద్దలూరు కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ జేవి నారాయణ గారు, జిల్లా కార్యదర్శి మద్దెల లక్ష్మీ గారు మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబానా గారు సీనియర్ నాయకులు చిన్నయ్య గారు,వీర రాఘవ రెడ్డి గారు, డాక్టర్ కిరణ్ కుమార్ గారు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాంజి యాదవ్ గారు జిల్లా కార్యవర్గ సభ్యులు రామేశ్వర్ రెడ్డి గారు ఎలగపాటి పోలయ్య గారు మార్కాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి సతీష్ గారు పుల్లల చెరువు మండల అధ్యక్షులు యోగేశ్వర్ గారు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో ప్రజల నుండి అర్జీల స్వీకరణ
## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి వెల్లడి.

మార్కాపురం జనవరి 19 (శ్రీ చక్ర)మార్కాపురం రాష్ట్రవ్యాప్తంగా బిజెపి పార్టీ నిర్వహిస్తున్నటువంటి జనతా వారధి కార్యక్రమాన్ని బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియుమార్కాపురంఎర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ తంగిరాల అశోక్ రెడ్డి అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగింది.ఈ సందర్భంగా వివిధ సామాజిక అంశాలపైన, వ్యక్తి గత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనతా వారధి కార్యక్రమం నిలుస్తుందని, సోమవారం జరిగిన జనతా వారధి కార్యక్రమానికి ప్రజలను మంచి స్పందన లభించిందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు గిద్దలూరు, కనిగిరి నియోజక వర్గాల పార్టీ ఇంచార్జ్ జేవి .నారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శి మద్దెల లక్ష్మీ , మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబానా, సీనియర్ నాయకులు చిన్నయ్య ,వీర రాఘవ రెడ్డి , డాక్టర్ కిరణ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాంజి యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామేశ్వర్ రెడ్డి, ఎలగపాటి పోలయ్య, మార్కాపురం పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి సతీష్, పుల్లల చెరువు మండల అధ్యక్షులు యోగేశ్వర్ , మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## గ్రామ స్థాయి నుంచే పార్టీ పటిష్ఠతకు "అన్నా"అడుగులు



మార్కాపురం జనవరి 19 ( శ్రీ చక్ర)మార్కాపురం 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెందినా ప్రజా క్షేత్రంలో.ప్రజలకోసం,వైఎస్సార్కార్యకర్తల కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తున్న పార్టీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యేఅన్నా. రాంబాబు మరోఅడుగు ముందుకేశారు.కూటమిప్రభుత్వ వరుస వైఫల్యాల నేపథ్యంలో ప్రజాఉద్యమాన్నికొనసాగిస్తూనే,గ్రామస్థాయిలో వైఎస్సార్ సీపీ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగాచేసుకున్నారు.మార్కాపురంనియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల నియామక కార్యక్రమంలో భాగంగా ఈరోజు తర్లుపాడు మండలం తాడివారిపల్లి గ్రామంలో సోమవారంఆయన పర్యటించారు. ఈసందర్భంగాపార్టీశ్రేణుల తోసమావేశంనిర్వహించి, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టే విధంగా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని, గ్రామస్థాయి నుంచి ప్రజలతో బలమైన అనుబంధం పెంచుకోవా ల్సిన అవసరం ఉందనితెలిపారు.అదేవిధంగా,తాడివారిపల్లి గ్రామానికి సంబంధించిన కొత్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ప్రకటించారు.పార్టీ నిర్మాణాన్ని మరింతపటిష్టంచేస్తూ,భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో యోగివేమన జయంతి కార్యక్రమం

మార్కాపురం జనవరి 19 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా కేంద్రంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్లోనీ రెడ్డి సంక్షేమ సేవా సంఘం కార్యాలయం నందు యోగి వేమన జయంతి వేడుకలనుఘనంగానిర్వహించారు..యోగి వేమన చిత్రపటానికి పూలమాలలువేసినివాళులర్పించారు రెడ్డి సంక్షేమ సేవా సంఘం సభ్యులు. సంఘసంస్కర్తగా, రచయితగా కవిగా ఎన్నో సేవలు అందించారని, యోగి వేమన తెలియని వారు, వానకు తడవని వారు లేరని, అటువంటి మహానీయుడిని గుర్తు చేసుకోవడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ప్రభుత్వం ఆయనను గుర్తించి అధికారికంగా ఆయన జయంతి వేడుకలు నిర్వహిస్తూ ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, రూరల్ అధ్యక్షుడు కుందూరు రమణారెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి ,గోగిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి, రావి చెంచి రెడ్డి, గుంటక భాస్కర్ రెడ్డి,వెన్న వెంకటరెడ్డి ,గోలమారి కాశిరెడ్డి, బత్తుల వెంకటరెడ్డి, కుందురు మల్లారెడ్డి ,రమణారెడ్డి, బలరాం రెడ్డి, యోగి రెడ్డి, నాగిరెడ్డి ,రాంరెడ్డి, రంగారెడ్డి,మరికొందరు రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు

# జనసేన గూటికి సుచరిత



గుంటూరు, జనవరి 19, ఏపీలో రాజకీయాలు విచిత్రంగా మారుతున్నాయి.కూటమి అధికారంలోకి వచ్చి 19 నెలలు అవుతోంది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపడేందుకు చేయని ప్రయత్నం అంటూ లేదు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఆ పార్టీలో ఉన్న చాలామంది నేతలు కూటమి పార్టీల్లో చేరారు. అయితే ఇటీవల ఆ చేరికలు తగ్గుముఖం పట్టాయి. అయితే సంక్రాంతి తర్వాత చాలామంది వైసిపి నేతలు పార్టీకి గుడ్ బై చెబుతారని ప్రచారం నడుస్తోంది. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని మహిళా నేతలకు ప్రాధాన్యత తగ్గినట్లు వార్తలు వస్తున్నాయి. అందుకే వారు పార్టీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు టాక్ నడుస్తోంది. ముఖ్యంగా గుంటూరు జిల్లాకు చెందిన ఓ మాజీ మంత్రి పార్టీకి రాజీనామా చేస్తారని పొలిటికల్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీఆవిర్భావం నుంచి జగన్ వెంట అడుగులు వేస్తున్న చాలామంది నేతలు ఉన్నారు. అటువంటి వారిలో గుంటూరు జిల్లాకు చెందిన మేకతోటి సుచరిత ఒకరు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆమెకు ఎంతగానో ప్రోత్సాహం అందించారు. జడ్పిటిసి సభ్యురాలిగా అవకాశం ఇచ్చారు. 2009లో ఆమె తొలిసారిగా గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతోనే అసెంబ్లీలో అడుగు పెట్టారు. అందుకే ఆయన అకాల మరణంతో కుమారుడు జగన్మోహన్ రెడ్డి వెంట అడుగులు వేశారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. అయితే ఉప ఎన్నికల్లో మరోసారి విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా రెండోసారి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో మూడోసారి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచేసరికి జగన్మోహన్ రెడ్డి తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. 2024 ఎన్నికల్లో నాలుగో సారి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు మేకతోటి సుచరితకొంతకాలంగా పొలిటికల్ గా సైలెంట్ గా ఉన్నారు సుచరిత మొన్నటి ఎన్నికల్లో ప్రత్తిపాడు బదులు తాడికొండ నుంచి పోటీ చేశారు. అది ఎంత మాత్రం ఆమెకు అంగీకారం కాదు. ఎందుకంటే 2009 నుంచి ఆమె ప్రత్తిపాడు నుంచి పోటీ చేస్తూ వచ్చారు. 2019లో అదే నియోజకవర్గంలో నుంచి గెలిచేసరికి జగన్ మంత్రివర్గంలో హోం మంత్రి పదవి అందుకున్నారు. కానీ విస్తరణలో భాగంగా రెండునర ఏళ్ళకే మంత్రి పదవి పోగొట్టుకున్నారు. అయితే తనను మంత్రివర్గం నుంచి తొలగించడం పై అసంతృప్తికి గురయ్యారు. పార్టీకి దూరమవుతారని కూడా ప్రచారం నడిచింది. అయినా సరే పార్టీలో కొనసాగుతూ వచ్చారు. కానీ జగన్మోహన్ రెడ్డి ఆమెను ప్రత్తిపాడు నుంచి తాడికొండ కు మార్చారు. అప్పట్లో కూడా ఆమె అసంతృప్తికి గురైనట్లు వార్తలు వచ్చాయి. అయితే గత 19 నెలల కాలంలో ఆమె యాక్టివ్ గా మారింది తక్కువ. అయితే వైసీపీలో ఉంటే తనకు రాజకీయ భవిష్యత్తు లేదని ఆమె భావిస్తున్నట్లు సమాచారం. అందుకే జనసేనలో చేరేందుకు ఆమె సిద్ధపడుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. సంక్రాంతి తర్వాత ఆమె జనసేన లో చేరడం ఖాయమని టాక్ నడుస్తోంది.

# జేసీ వర్సెస్ కేతిరెడ్డి...



అనంతపురం, జనవరి 19, ఎవ్వరికీ భయపడే ముచ్చటే లేదు. ఎట్లైతే గట్లాయె. ఏడికైతే గాడికాయే. బట్ వన్ కండీషన్. నీ ఫ్యామిలీ..నా ఫ్యామిలీనే తేల్చుకుందాం..అంటూ తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డికి సవాల్ చేశారు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి. రాయలసీమ పౌరుషంపై జేసీ ప్రభాకర్‌రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించిన పెద్దారెడ్డి..డేట్ టైం ఫిక్స్ చెయ్ అంటూ..బాలయ్య సినిమాలోని పాపులర్ మాస్ డైలాగ్‌ను రిపీట్ చేశారు.దీంతో తాడిపత్రిలో మళ్లీ రాజకీయ వేడి రాజుకుంటుంది. అటు జేసీ ఫ్యామిలీ ఇటు కేతిరెడ్డి పెద్దారెడ్డి హైవోల్టేజ్ పొలిటికల్ ఫైట్‌కు దిగుతున్నారు. ఇదంతా రాయలసీమ పౌరుషం మీద డిబేట్ అంటున్నారు. నేను రెడీ అంటే నేను రెడీ అంటూ..మీసాలు మెలేస్తున్నారు. లేటెస్ట్‌గా రాయలసీమ పౌరుషంపై తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నానని కేతిరెడ్డి పెద్దారెడ్డి స్పష్టం చేశారు. అంతే కాదు ఎక్కడైనా ఎప్పుడైనా తాను చర్చకు రెడీ అంటూ బింగ్ సౌండ్ చేశారు పెద్దారెడ్డి.తాడిపత్రిని గత మూడు దశాబ్దాలుగా జేసీ ఫ్యామిలీ పాలిస్తే..తాను ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్నానని..రెండు పాలనలపై చర్చకు సిద్ధమంటూ ఛాలెంజ్ చేస్తున్నారు కేతిరెడ్డి. డేట్ టైం మీరే ఫిక్స్ చేయండి అని జేసీ ప్రభాకర్ రెడ్డికే చాన్స్ ఇచ్చారు. అంతేకాదు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. తాడిపత్రిలో అయినా లేక రాయలసీమ జిల్లాల్లో ఎక్కడైనా తాను చర్చకు రెడీగా ఉన్నాను అని ప్రతి సవాల్ చేశారు పెద్దారెడ్డి.జేసీ ఫ్యామిలీ పాలనలో మాజీ ఎమ్మెల్యేగా తనకే స్వేచ్ఛగా తిరిగే అవకాశం లేదని పెద్దారెడ్డి అంటున్నారు. తాను నియోజకవర్గంలోకి అడుగు పెట్టకుండా జేసీ ప్రభాకర్‌రెడ్డి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని పాలిస్తున్నారని ఫైర్ అవుతున్నారు. అలాంటి జేసీ ప్రభాకర్‌రెడ్డి రాయలసీమ పౌరుషం అంటూ తనకు సవాల్ విసరడం మీద తాను పాజిటివ్‌గానే రియాక్ట్ అవుతున్నానని..బహిరంగ చర్చకు తాను ఎప్పుడూ సిద్ధమే అని కేతిరెడ్డి ప్రకటించారు.అయితే ఓపెన్ డిబేట్‌కు ఓ కండీషన్ పెట్టారు పెద్దారెడ్డి. బహిరంగ చర్చకు జేసీ కుటుంబం, తన కుటుంబం మాత్రమే హాజరు కావాలని పెద్దారెడ్డి షరతు పెట్టారు. రెండు కుటుంబాల సమక్షంలోనే ఎవరి పాలన ఎలా ఉందనేది తేల్చుకుందామని అంటున్నారు. తాను ఎవరికీ దేనికీ భయపడేవాడిని కానని అంటున్న పెద్దారెడ్డి..దేఖ్ లేంగే అంటూ సవాల్ విసిరారు.గత కొన్ని రోజులుగా తాడిపత్రి చాలా సెన్సిటివ్ ఏరియాగా మారిపోయింది. ఎన్నికల రిజల్ట్ తర్వాత..అక్కడ రాజకీయ వేడి ఇంకా రాజుకుంది. ఆ తర్వాత కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రాకుండా పోలీసులు అడ్డుకోవడం..మరింత రచ్చకు దారితీసింది. ఈ క్రమంలోనే కోర్టుకెళ్లి ఆర్డర్స్ తెచ్చుకుని పోలీస్ బలగాల మధ్య పెద్దారెడ్డి తాడిపత్రిలోకి ఎంట్రీ ఇవ్వడం ఇంకా హాట్ టాపిక్ అయింది.ఇక అప్పటి నుంచి జేసీ ఎబ పెద్దారెడ్డి అన్నట్లుగా..సినిమాలో క్లైమాక్స్ రేంజ్‌లో పాలిటిక్స్ హీటెక్కుతున్నాయి. ఇద్దరు నేతలు సవాళ్లు, ప్రతి సవాళ్లు చేసుకోవడంతో తాడిపత్రి ఫైట్ నెక్ట్స్ లెవల్‌కు చేరుకుంటుంది. పెద్దారెడ్డి కామెంట్స్‌పై జేసీ ఎలా రియాక్ట్ అవుతారో.? బిగ్ డిబేట్‌కు సిద్ధపడుతారో.? లేక డైలాగ్‌వార్‌కే పరిమితం అవుతారో చూడాలి మరి.


# టీడీపీలో ఏం జరుగుతోంది...



విజయవాడ, జనవరి 19, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారు. కానీ ఆయన శ్రమను ప్రజలు గుర్తిస్తున్నారు కానీ ఎమ్మెల్యేలు మాత్రం గుర్తించడం లేదు.ఎక్కువ మంది శాసనసభ్యులు తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటూ హెచ్చరికలు చేస్తున్నప్పటికీ వారి వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు నిజంగా దోపిడీకి దిగుతున్నారన్న విమర్శలు సొంత పార్టీ కార్యకర్తల నుంచే వినిపిస్తున్నాయి. గతంలో ప్రధాన మీడియా ద్వారా వచ్చే విమర్శలు.. ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా వస్తున్నాయి.ఇటీవల మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి అందిన నివేదిక మేరకు దాదాపు 48 మంది ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేదని, ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ పాల్గొనడం లేదని స్పష్టం చేసింది. అయితే వారిని చంద్రబాబు హెచ్చరించినట్లుగా వార్తలు వచ్చినప్పటికీ ఎమ్మెల్యే పనితీరు మాత్రం గాడిన పడలేదన్నది వాస్తవం. ఎందుకంటే ప్రతి పనికీ పర్సంటేజీలు. ప్రతి కార్యక్రమంలో అవినీతి. సొంత పార్టీ నేతలను కూడా వారు వదలకుండా దోపిడీకి తెరతీస్తున్నారన్న విమర్శలున్నాయి. చంద్రబాబు చూసీ చూడనట్లు వ్యవహరించడం వల్ల, లోకేశ్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఎమ్మెల్యేలు కొందరు నిర్భీతిగా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ప్రచారం పార్టీలోనే జరుగుతుంది.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్నిల మధ్య తలెత్తిన వివాదంలోనూ ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కొలికపూడి శ్రీనివాసరావు ఎంపీపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. అయినా సరే ఆయనను పిలిచి మందలించిన సందర్భం లేదు. అలాగే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్ ప్రసాద్ విషయంలో కానీ, ఉత్తరాంధ్ర జిల్లాలోని కొందరు ఎమ్మెల్యేల పనితీరుపై అక్కడి కార్యకర్తలే నేరుగా ఆరోపణలు చేస్తున్నారు. అయినా పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదు. ఇప్పటికే ఎమ్మెల్యేల పనితీరుతో పార్టీ బాగా డ్యామేజీ అయింది. ఇక రానున్న కాలంలో ఇలాంటి మెతక వైఖరిని అవలంబిస్తే మాత్రం ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో టీడీపీ కి నష్టం తప్పదన్న సంకేతాలు ఆ పార్టీ కార్యకర్తల నుంచే వినిపిస్తున్నాయి.

# కోట్ల ఫ్యామిలీ దూరమేనా

కర్నూలు, జనవరి 19, టీడీపీ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి పార్టీ అధినాయకత్వంపై అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఆయన గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. పార్టీ అధినాయకత్వాన్ని కలిసే ప్రయత్నం కూడా కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి చేయడం లేదట. దీంతో డోన్ నియోజకవర్గంలో మాత్రమే కాదు కర్నూలు జిల్లాలో కోట్ల మౌనంపై అనేక ఊహాగానాలు ఊపందుకుంటున్నాయి. మాజీ ముఖ్యమంత్రి కుమారుడు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల ముందు వరకూ యాక్టివ్ గా తిరిగిన ఆయన ఎమ్మెల్యే అయిన తర్వాత మాత్రం పూర్తిగా నిరాశలో మునిగిపోయారు. కర్నూలు జిల్లాలో కోట్ల కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. అదే సమయంలో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యుడిగా ఒక వెలుగు వెలిగారు...2024 ఎన్నికలకు ముందు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి తన కుటుంబంతో కలసి టీడీపీలో చేరారు. తన తండ్రి సుదీర్ఘకాలం కొనసాగిన కాంగ్రెస్ పార్టీని వదిలేసి ఆయన టీడీపీ కండువా కప్పుకున్నారు. రాష్ట్ర విభజనకు కారణమైన కాంగ్రెస్ కు రాష్ట్రంలో పుట్టగతులు లేవని భావించిన ఆయన ఆ నిర్ణయం తీసుకున్నారని అంటారు. వైసీపీలోకి వెళ్లడం ఇష్టంలేక టీడీపీలోకివచ్చారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి రాకతో కర్నూలు జిల్లాలో టీడీపీకి అదనపు బలం చేకూరినట్లయింది. అయితే దే సమయంలో తనకు శత్రువుగా భావించే కేఈ కృష్ణమూర్తి కూడా రాజకీయంగా రిటైర్ అయ్యారు. కానీ కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాత్రం ఎమ్మెల్యే సీటును అయిష్టంగానే తీసుకున్నారు. గెలిచిన తర్వాత మంత్రి పదవి



వస్తుందని ఆశిస్తే, తన రాజకీయ అనుభవమంత వయస్సు లేని టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి మంత్రి కావడం ఆయనను కుదురునివ్వకుండా చేస్తుందంటున్నారు.వచ్చే ఎన్నికల నాటికి తాను కూడా రాజకీయంగా వైదొలగాలని కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి నిర్ణయించుకున్నట్లు సమాచారం. అవసరమైతే తన సతీమణిని రాజకీయాల్లో కొనసాగించాలని, తాను మాత్రం రాజకీయాల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు ఆయన సన్నిహితుల వద్ద పదే పదే ప్రస్తావిస్తున్నారట. తాను ఇక ఏ ఎన్నికల్లో పోటీ చేయబోనని కుటుంబంలోని ముఖ్యులతో పాటు సన్నిహితులకు కూడా కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి చెబుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం డోన్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నా అక్కడికే పరిమితమయిన కోట్ల ఇక రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదంటున్నారు. రాజకీయాలు ఇక తనకు పనికి రావని కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి సన్నిహితుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. మరి కోట్ల నిర్ణయం ఎలా ఉంటుందన్నది చూడాలి.

# పట్టు కోల్పోతున్నారా...


కడప, జనవరి 19,పులివెందుల అంటేనే ఒకప్పుడు వైఎస్ కుటుంబానికి అడ్డా అనే మాట రాజకీయాల్లో బలంగా వినిపించేది. వరుస విజయాలతో ఈ నియోజకవర్గం వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కి అత్యంత బలమైన కంచుకోటగా నిలిచింది. అయితే రాజకీయాలు ఎప్పుడూ ఒకేలా ఉండవు. కాలం మారితే పరిస్థితులు కూడా మారతాయన్న మాట ఇప్పుడు పులివెందులలో స్పష్టంగా కనిపిస్తోంది. తాజాగా తెలుగుదేశం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుండటంతో ఇక్కడి రాజకీయ వాతావరణం పూర్తిగా మారుతున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.ఇటీవలి కాలంలో పులివెందుల నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు గణనీయంగా పెరిగాయి. ఒకప్పుడు జగన్‌తో కలిసి నడిచిన నాయకులే ఇప్పుడు పార్టీకి దూరమవుతున్నారు. గత జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలవడం ఈ మార్పులకు ఆరంభంగా మారింది. ఆ తర్వాత దశలవారీగా పలువురు ముఖ్య నేతలు టీడీపీ వైపు చూస్తున్నారు. బయటకు పెద్దగా హడావుడి లేకపోయినా, చాపకింద నీరు మాదిరిగా టీడీపీ ప్రభావం గ్రామగ్రామానికీ విస్తరిస్తోందనే అభిప్రాయం వినిపిస్తోంది.ప్రత్యామ్నాయంగా బలమైన పార్టీగా టీడీపీ మాత్రమే కనిపిస్తుండటం కూడా ఈ వలసలకు కారణమని చెబుతున్నారు. ఇతర పార్టీల ప్రభావం పెద్దగా లేకపోవడంతో అసంతృప్త నేతలు సూటిగా టీడీపీ గూటికే చేరుతున్నారు. ఈ క్రమంలో వేంపల్లి ప్రాంతానికి చెందిన వైసీపీ నేత, జగన్‌కు సన్నిహితుడిగా పేరున్న చంద్రశేఖర్ రెడ్డి టీడీపీ కండువా కప్పుకోవడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. ఆయనతో పాటు వందలాది మంది కార్యకర్తలు కూడా సైకిల్ పార్టీ వైపు అడుగులు వేయడం వైసీపీకి షాక్‌లా మారింది.ఒకప్పుడు జగన్ కోసం ప్రాణం ఇస్తామని చెప్పిన నేతలు కూడా పార్టీని వీడటం వైసీపీ పరిస్థితిని మరింత క్లిష్టంగా మారుస్తోంది. ఇదే సమయంలో టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి చేసిన ప్రకటనలు కూడా కీలకంగా మారాయి. కొత్తగా వచ్చే వారికి పార్టీ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, ఎవరినీ బలవంతంగా రప్పించబోమని, కానీ స్వచ్ఛందంగా వస్తే మాత్రం ఆహ్వానిస్తామని ఆయన స్పష్టం చేశారు. దీంతో అసంతృప్త వైసీపీ నేతలు టీడీపీ వైపు చూస్తున్నారని రాజకీయ వర్గాలు అంటున్నాయి.ఇక ఓటు బ్యాంకు విషయంలోనూ మార్పు సంకేతాలు కనిపిస్తున్నాయని టీడీపీ నేతలు చెబుతున్నారు. ఒకప్పుడు ప్రతి ఇంట్లో వైసీపీ మాట వినిపించేదని, ఇప్పుడు ఆ స్థాయి ఉత్సాహం కనిపించడం లేదని వారు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పులివెందులలో సమర్థంగా అమలవుతున్నప్పటికీ, ప్రజల్లో రాజకీయ అభిరుచులు మారుతున్నాయన్న భావన బలపడుతోంది. రాబోయే మునిసిపల్ ఎన్నికల నాటికి ఈ ప్రభావం మరింత స్పష్టంగా బయటపడే అవకాశముందని అంచనా వేస్తున్నారు. మొత్తం మీద వైఎస్ జగన్‌కు బలంగా నిలిచిన పులివెందుల రాజకీయంగా క్రమంగా డైల్యూట్ అవుతోందన్న చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది.

# ఇచ్ఛాపురం కోసం మాస్టర్ ప్లాన్

శ్రీకాకుళం, జనవరి 19, వైసీపీ ఎన్ని రకాలుగా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నా..ఇచ్చాపురంలో వైసీపీ జెండా ఎగరడం లేదు. అయితే నేతల గ్రూపుల గోలనే దీనికి కారణమంటూ చెప్పుకొస్తారు సిక్కోలు వైసీపీ లీడర్లు. ఇచ్చాపురం నుంచి బెందాళం అశోక్ టీడీపీ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలుపొందుతూ వస్తున్నారు.టీడీపీ ఆవిర్భావం తర్వాత ఇచ్చాపురం నియోజకవర్గం ఆ పార్టీకి కంచుకోటగా నిలుస్తోంది. అంతకుముందు కూడా కాంగ్రేసేతర అభ్యర్థులే ఎక్కువగా అక్కడ గెలుస్తూ వచ్చారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైసీపీవైపు మళ్లింది. కానీ టీడీపీ టీడీపీ ఓటు బ్యాంకు మాత్రం ఆ పార్టీకే ఉంది.ఫ్యాన్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఇచ్చాపురం నుంచి 2014లో వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన నర్తు రామారావు ఓటమి చెందగా..2019లో పిరియా సాయిరాజ్‌ను పోటీకి దింపింది వైసీపీ. అతను కూడా ఓటమి చెందడంతో 2024 సార్వత్రిక ఎన్నికల ముందు సాయిరాజ్‌ను సమన్వయకర్తగా తప్పించి ఆ బాధ్యతలను ఆయన సతీమణి పిరియా విజయమ్మకు అప్పజెప్పారు. 2024 ఎన్నికల్లో విజయమ్మకి కూడా ఓటమి తప్పలేదు. దీంతో హ్యాట్రిక్ కొట్టారు బెందాళం అశోక్.ఈ సారి ఇచ్చాపురంలో ఎలాగైనా పాగా వేయాలని అధినేత జగన్ పట్టుదలతో ఉన్నారని చెప్పుకుంటున్నారు వైసీపీ నేతలు. వచ్చే ఎన్నికల్లో ఇచ్చాపురం నుంచే వైసీపీ విజయ ఢంకా మోగించాలని పార్టీ నేతలకు టార్గెట్ ఫిక్స్ చేశారట వైసీపీ పెద్దలు. దానికి అనుగుణంగానే గేమ్ ప్లాన్ మారుస్తున్నారట. ఇచ్చాపురం నియోజకవర్గంలో జనాభా పరంగా రెడ్డిక సామాజిక వర్గంతో పాటు యాదవ, కళింగ, అగ్నికుల క్షత్రియ వర్గాల ఓటర్లు ఎక్కువగా ఉంటున్నారు.అయితే గత రెండుసార్లు..కళింగ సామాజిక వర్గానికి చెందిన పిరియా సాయిరాజ్ కుటుంబానికే ఎమ్మెల్యే టికెట్ కేటాయించారు జగన్. రెండో సామాజిక వర్గం అయిన యాదవ్‌కు ఎమ్మెల్సీని ఇచ్చారు. అయినప్పటికీ నేతల మధ్య పొసగడం లేదు. గ్రూపు రాజకీయాలు రోజు రోజుకు పెరుగుతూనే ఉన్నాయి..తప్ప తగ్గడం లేదు. దీంతో మరో కొత్త నేతకు అవకాశం ఇచ్చారంటున్నారు అక్కడ క్యాడర్. సీనియర్ నేతలను పక్కన పెట్టి..గత ప్రభుత్వ హయాంలో రెడ్డిక కార్పొరేషన్ ఛైర్మన్‌గా పనిచేసిన శ్యాంప్రసాద్ రెడ్డికి..ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారంటున్నారు.ఇచ్చాపురం వైసీపీ బాధ్యతలు శ్యాంప్రసాద్ రెడ్డికి ఇవ్వడం వెనుక పెద్ద స్కెచ్చే ఉందనే చర్చ జరగుతుంది. సిక్కోలు జిల్లాలో..ఎమ్మెల్యేగా ఉన్న బెందాళం అశోక్ కళింగ సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో గత రెండు సార్లు కూడా కళింగ సామాజిక వర్గానికి చెందిన పిరియా సాయిరాజ్ దంపతులను బరిలో దించింది. అది పెద్దగా వర్కౌట్ అవ్వలేదు.దీంతో నియోజకవర్గంలో అధిక జనాభా కలిగిన రెడ్డిక సామాజికవర్గంపై ఫోకస్ పెట్టిందట వైసీపీ. రెడ్డిక వర్గం డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా ఉండటంతో..ఈ సారి వైసీపీ పెద్దల ప్లాన్ వర్కౌట్ అవుతుందనే అంచనాలున్నాయట. ఇప్పటికే యాదవ సామాజిక వర్గానికి చెందిన కీలక నేత నర్తు రామారావుకి ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారు.దీంతో రెడ్డిక, కళింగ, యాదవ సామాజిక వర్గాలు తమకి కలిసి వస్తాయన్న లెక్కల్లో వేసుకుంటున్నారట ఫ్యాన్ పార్టీ లీడర్లు. అయితే గ్రూప్ రాజకీయాలకు పెట్టింది పేరుగా ఉన్న ఇచ్చాపురం వైసీపీలో శ్యాంప్రసాద్ రెడ్డి ఎలా నెగ్గుకు వస్తారనేది చర్చనీయాంశంగా మారింది. అందరినీ ఒక్కతాటిపైకి తీసుకొస్తే తప్ప విజయం అంత ఈజీ కాదని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తుంది. మరి వైసీపీ కొత్త స్కెచ్ ఎంతవరకు సక్సెస్ అవుతందో చూడాలి మరి.

# పాపం... శీనన్న

విశాఖపట్టణం, జనవరి 19, విశాఖకు చెందిన మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ ఎక్కడ ఉన్నారన్నది ఎవరికీ అర్థం కావడం లేదు. ఆయన వైసీపీకి రాజీనామా చేసి ప్రస్తుతం తన వ్యాపారాలను చూసుకుంటున్నారని మాత్రం చెబుతున్నారు. రాజకీయాలకు మాత్రం దూరంగా ఉంటున్నారు. రాజకీయాల్లోకి వేగంగా దూసుకు వచ్చి పార్లమెంటు సభ్యుడిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా అయిన అవంతి శ్రీనివాస్ అంతే స్పీడ్ తో రాజకీయాల నుంచి బ్రేక్ ఇవ్వడంపై చర్చ జరుగుతంది. వైసీపీకి మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పార్టీకి రాజీనామా చేసిన తర్వాత ప్రస్తుతం రాజకీయంగా ఖాళీగానే ఉన్నారు. ఆయన తన విద్యాసంస్థలను చూసుకోవడానికే పరిమితయ్యారు. అయితే ఆయన వైసీపీకి రాజీనామా చేసి నెలలు గడుస్తున్నా ఏ పార్టీలో చేరలేదు.ఆయన పార్టీలో చేరాలనుకున్నప్పటికీ ఇప్పటికే విశాఖ ప్రాంతంలో అధికార పార్టీలో నేతలు ఎక్కువ కావడంతో పాటు ఆయనను చేర్చుకుంటే లేనిపోని తలనొప్పులు వస్తాయని భావించి ఏ పార్టీ కూడా ఆయనను దరిచేరనివ్వకపోవడంతోనే సమయం కోసం వెయిట్ చేస్తున్నారంటున్నారు. ఆర్థికంగా, సామాజికవర్గ పరంగా బలమైన నేతగా ఉన్న అవంతి శ్రీనివాస్ జనసేనలో చేరాలనుకున్నప్పటికీ అక్కడ ఎంట్రీ దొరకలేదు. ఇక టీడీపీ నుంచి వైసీపీలోకి వెళ్లడంతో ఆయనను చేర్చుకోవడంపై స్థానిక టీడీపీ నాయకత్వం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.



# ఉడకబెట్టిన చిలగడదుంపలు రోజుకొక్కటి తీసుకున్నా చాలు..




చిలగడదుంప.. సాధారణంగా దీన్ని స్వీట్ పొటాటో అని పిలుస్తుంటారు. విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడ్ల సమృద్ధిగా గల ఓ శక్తివంతమైన సూపర్ ఫుడ్. రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీనిలోని పోషకాలే దీనిని సూపర్ ఫుడ్‌గా చేశాయి. ఈ ప్రత్యేకమైన దుంపలోని పోషక విలువలు, అద్భుత ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. తీయగా, పిండిపదార్థాలతో కూడిన చిలగడదుంప కడుపు నిండిన అనుభూతినిస్తుంది. చిలగడదుంప రోజువారీ ఫైబర్ అవసరంలో 15 శాతం అందిస్తుంది. కరిగే, కరగని ఫైబర్స్ జీర్ణక్రియను మెరుగుపరిచి, మలబద్ధకాన్ని నివారిస్తాయి. వీటిలోని యాంటీఆక్సిడెంట్లు డయాబెటిస్, కొలన్ క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. ' మంటను తగ్గిస్తుంది: చిలగడదుంపలో విటమిన్ సీ, కెరోటినాయిడ్లు, ఫెనైల్‌ప్రొపనాయిడ్లు వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలం. వీటి యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఆర్థరైటిస్ వంటి మంట సంబంధిత పరిస్థితుల నుండి రక్షణ కల్పిస్తాయి. ఊదారంగు చిలగడదుంపలలోని యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. కంటి చూపుకు మేలు చేస్తుంది: చిలగడదుంపలలో కంటి, రెటీనా ఆరోగ్యానికి మంచివైన పాలిఫెనోలిక్ సమ్మేళనాలు ఉంటాయి. బీటా–కెరోటిన్ విటమిన్ ఏగా మారి విటమిన్ ఎ లోపాన్ని నివారిస్తుంది. దృష్టి కోల్పోవడానికి ప్రధాన కారణమైన మాక్యులర్ డీజెనరేషన్‌ను కూడా బీటా–కెరోటిన్ నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: చిలగడదుంపలోని విటమిన్ ఏ కంటిని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా, రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. ఒకే చిలగడదుంప శరీర విటమిన్ ఏ అవసరంలో 102 శాతం అందిస్తుంది. ఇది ప్రేగుల లోపలి పొరను కాపాడుతూ, హానికరమైన సూక్ష్మజీవులు ప్రవేశించకుండా నిరోధిస్తుంది. తద్వారా రోగనిరోధక వ్యవస్థ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఎ మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది: చిలగడదుంపలు మెదడు పనితీరుకు చాలా మంచిది. మూడ్‌ను నియంత్రించే న్యూరోట్రాన్స్మిటర్ సెరోటోనిన్‌ను ప్రేరేపించే విటమిన్ ః6 ఇందులో పుష్కలం. జ్ఞాపకశక్తిని మెరుగుపరిచే ఆంథోసైనిన్ కూడా ఉంటుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: అధిక ఫైబర్, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, నెమ్మదిగా జీర్ణం కావడంతో బరువు తగ్గడానికి చిలగడదుంపలు మంచివి. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి సాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: చిలగడదుంపలు పొటాషియంతో సమృద్ధిగా ఉండటం వల్ల గుండె ఆరోగ్యానికి మంచివి. పొటాషియం సోడియం స్థాయిలను నియంత్రిస్తూ రక్తపోటును తగ్గిస్తుంది, చెడు కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో చిలగడదుంపలు తోడ్పడతాయి.

# నయా స్టైల్ 'ఎగ్ బుర్జీ'.. ఇలా చేస్తే టేస్ట్ అదుర్స్..!



రోజూ కోడిగుడ్డు తినడం వల్ల ఎన్నో రకాల అరోగ్య ప్రయోజనాలున్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకూ వీటిని ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. రోజూ గుడ్డును ఏదో రూపంలో తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే గుడ్డుతో చాలామంది అనేక రకాల వంటలు చేసుకుంటారు. గుడ్డుతో ఆమ్లెట్, గుడ్డు పులుసు, ఫ్రై, ఎగ్ బుర్జీ చేసుకుంటారు. అయితే ఇప్పుడు నయా స్టైల్ ఎగ్ బుర్జీ తయారీని ఎక్కువగా చేసుకుంటున్నారు. మరి ఈ ఎగ్ బుర్జీ ఎలా తయారు చేయాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? ఎగ్ బుర్జీ తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే..కోడిగుడ్లు ఐదు లేదా ఆరు, నూనె తగినంత పోపు గింజలు రెండు టేబుల్?స్పూన్ లు, ఉల్లిపాయలు రెండు, కరివేపాకు కొద్దిగా, బీన్స్ ముక్కలు ఒక కప్పు, క్యారెట్ ముక్కలు ఒక కప్పు,పసుపు కొద్దిగా, కొత్తిమీర తరుగు తీసుకోవాలి. ఇక ఎగ్ బుర్జీ తయారీ విధానం చూస్తే.. ముందుగా ఉల్లిపాయలు బీన్స్?, క్యారెట్ శుభ్రంగా కడిగి చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఎగ్ బుర్జీ కోసం స్టవ్ ఆన్ చేసుకుని గిన్నె పెట్టుకోవాలి. అందులో నూనె పోయాలి. నూనె వేడయ్యాక పోపు గింజలు వేసి వేయించుకోవాలి. ఇప్పుడు అందులో ఉల్లిపాయ ముక్కలు వేసి ఫ్రై చేసుకోవాలి. అందులోనే కరివేపాకు వేసుకోవాలి. తర్వాత అందులో పసుపు వేయాలి. కొద్దిసేపు మగ్గించుకున్నాక అంచుల వెంబడి అనుకొని మధ్యలో ఎగ్స్ ను పగులగొట్టి పోయాలి. ఇప్పుడు బీన్స్ మిశ్రమాన్ని , ఎగ్ మిశ్రమాన్ని చక్కగా కలుపుకోవాలి. ఇప్పుడు అందులో కారంను తగినంత వేయాలి. అదే విధంగా చివరిలో సన్నని కొత్తిమీర తరుగు వేసి దింపుకుంటే సరి.. సూపర్ టేస్టీ ఎగ్ బుర్జీ కర్రీ రెడీ అయినట్టే..

# బెస్ట్ టేస్టుతో "చుక్కకూర పప్పు" ఎలా చేయాలంటే..



తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన సాంప్రదాయ వంటకం "పప్పు". పప్పు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఐరన్, కాల్షియం, ప్రొటీన్లు శరీరానికి అవసరమైన పోషకాలను సమృద్ధిగా ఉంటాయి. సాదాసీదా పదార్థాలతో తయారవుతూనే, అత్యద్భుతమైన రుచిని అందించే ఈ వంటకం కుటుంబంలో చిన్నవారికి, పెద్దవారికి సమానంగా ఇష్టమవుతుంది. అయితే పప్పులో పలు రకాలు ఉంటాయి. కాగా వేసవిలో గానీ, చలికాలంలో గానీ అన్నంలోకి బాగా సరిపడే, ఆరోగ్యానికి మేలు చేసే వంటకం చుక్కకూర పప్పు. ఇనుము, ఫైబర్, విటమిన్లతో నిండిన చుక్కకూరను పప్పుతో కలిపి వండితే రుచి, పోషకాలు రెండూ ఒకేసారి దొరుకుతాయి. ఇప్పుడు ఇంట్లోనే రుచికరంగా, సంప్రదాయ పద్ధతిలో చుక్కకూర పప్పు ఎలా తయారు చేసుకోవాలో మీకోసం ప్రత్యేకంగా .. అన్నం లోనే కాదు టిఫిన్స్ కు సూపర్ " కావలసిన పదార్థాలు.. కందిపప్పు / పెసరపప్పు – 1 కప్పు చుక్కకూర – 1 పెద్ద కట్ట "కలగూర, టమాటా రోటి పచ్చడి.. తింటే అస్సలు వదిలిపెట్టరు!" ఉల్లిపాయ – 1 (సన్నగా తరిగినది) టమాట – 1 (తరిగినది) పచ్చిమిర్చి – 2–3 (చీల్చినవి) ఇలా చేస్తే టేస్ట్ నెక్స్ట్ లెవెల్" అల్లం–వెల్లుల్లి పేస్ట్ / తరిగినది – 1 టీస్పూన్ పసుపు – ½ టీస్పూన్ ఉప్పు – రుచికి సరిపడా నెయ్యి లేదా నూనె – 1–2 టీస్పూన్లు ఆవాలు – ½ టీస్పూన్ జీలకర్ర – ½ టీస్పూన్ ఇంగువ – చిటికెడు (ఐచ్చికం) కరివేపాకు – కొద్దిగా కొత్తిమీర – సన్నగా తరిగినది తయారీ విధానం.. కందిపప్పు లేదా పెసరపప్పును శుభ్రంగా కడిగి, కుక్కర్‌లో తగినంత నీరు, కొద్దిగా పసుపు వేసి మెత్తగా ఉడికించాలి. (ప్రెషర్ కుక్కర్‌లో అయితే 3–4 విజిల్స్ సరిపోతాయి ) ఆవాలు, జీలకర్ర, ఇంగువ వేసి చిటపటలాడనివ్వాలి తర్వాత ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, అల్లం–వెల్లుల్లి వేసి మగ్గే వరకు వేయించాలి టమాట ముక్కలు వేసి మెత్తబడే వరకు ఉడికించాలి ఉడికించిన పప్పును పాన్‌లోకి వేసి బాగా కలపాలి శుభ్రం చేసి సన్నగా తరిగిన చుక్కకూర, ఉప్పు, కొద్దిగా పసుపు వేసి కలపాలి మీడియం మంటపై చుక్కకూరలోని నీరు ఇంకిపోయే వరకు ఉడికించాలి ఇప్పుడు చిన్న పాన్‌లో నెయ్యి వేడి చేసి ఆవాలు, జీలకర్ర, కరివేపాకు వేసి వేయించాలి ఈ తాలింపును పప్పులో వేసి కలపాలి సర్వ్ చేయడం.. పైపైకి సన్నగా తరిగిన కొత్తిమీర చల్లి వేడి వేడి అన్నంలో కొద్దిగా నెయ్యి వేసుకుని తింటే అదిరిపోయే రుచి వస్తుంది. టిప్స్.. మరింత రుచికి కొద్దిగా పచ్చి మిరియాల పొడి లేదా వెల్లుల్లి తాలింపు వేయవచ్చు పిల్లలకు ఇష్టంగా ఉండాలంటే పెసరపప్పు వాడటం మంచిది తక్కువ నూనెతో కూడా ఈ కూర చాలా టేస్టీగా ఉంటుంది ఈ విధంగా తయారు చేసిన చుక్కకూర పప్పు రుచికరంగా ఉండటమే కాదు, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. రోజూ తినే భోజనంలో ఇలాంటి ఆకుకూరలు చేర్చితే శరీరం ఎప్పుడూ ఫిట్‌గా ఉంటుంది. చుక్కకూర పప్పు – ఆరోగ్య ప్రయోజనాలు.. రక్తహీనత (అనీమియా) నివారణకు ఉపయుక్తం జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది శరీరానికి చలవ చేస్తుంది ప్రోటీన్లు, ఐరన్ సమృద్ధిగా లభిస్తాయి పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ సరిపడే వంటకం

# భోంచేసేటప్పుడు ఓ పచ్చి మిర్చిని నమలండి చాలు..కొన్ని రోగాలు దరిచేవండోయ్!!


రోజువారీ ఆహారంలో పచ్చి మిరపకాయ సర్వ సాధారణం. కారం కోసం భోజనంలో వీటిని తరచుగా తీసుకుంటారు. ఇవి లేని కూరలు, చట్నీలు, పచ్చళ్లు ఊహించలేం. పచ్చి మిర్చిలో ఐరన్, పొటాషియం, విటమిన్ సీ, విటమిన్ ఏ వంటి కీలకమైన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీర పనితీరుకు అత్యవసరం కూడా. రుచికి మించి పచ్చి మిర్చి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. పచ్చి మిర్చిలోని కీలకమైన క్యాప్సైసిన్ జీవక్రియను వేగవంతం చేస్తుంది. వేడిని ఉత్పత్తి చేయడం ద్వారా ఇది శరీరంలో నిల్వ ఉన్న కొవ్వును విచ్ఛిన్నం చేసి, బరువు తగ్గడానికి తోడ్పడుతుంది. విటమిన్ బీ5 కొవ్వు ఆమ్లాల విచ్ఛిన్నతకు సాయపడుతుంది. ఇందులో ఉండే కేలరీలు దాదాపు సున్నా. బరువు తగ్గాలనుకునే వారికి ఇదొక ప్రత్యామ్నాయం. జీవక్రియను మెరుగుపరచి, శరీరంలో నిల్వ ఉన్న కొవ్వును కరిగించడం ద్వారా పచ్చి మిర్చి సమర్థవంతంగా బరువు తగ్గడానికి దోహదపడుతుంది. విటమిన్ ఏ లోపం వల్ల రేచీకటి, తీవ్రమైన సందర్భాల్లో కోలుకోలేని అంధత్వం సంభవించవచ్చు. పచ్చి మిర్చిలో విటమిన్ ఏ పుష్కలంగా ఉండటం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే కంటి ఆరోగ్యానికి అవసరం అయ్యే కాపర్ మినరల్స్ కూడా పచ్చి మిర్చిలో లభిస్తుంది. దృష్టి లోపాన్ని నివారించడం, దాన్ని కాపాడుకోవడానికి పచ్చి మిర్చిని ఆహారంలో చేర్చుకోవడం ఎంతగానో ప్రయోజనకరం. పచ్చి మిర్చిలో ఉండే శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్, విటమిన్ సీ వంటి పోషకాలు.. చర్మాన్ని బిగుతుగా, ఆరోగ్యంగా ఉంచే కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇవి చర్మానికి రక్షణ కవచంగా పనిచేస్తాయి. దీనిలోని



ఫైటోన్యూట్రియెంట్స్ ముడతలు, మొటిమలు, మచ్చలు వంటి చర్మ సమస్యలను నయం చేస్తాయి. విటమిన్– ఈ సహజ నూనెలను ఉత్పత్తి చేసి, మెరిసే, ఆరోగ్యవంతమైన చర్మాన్ని అందిస్తుంది. ఖనీలివతీవట ఃఎ పచ్చి మిర్చిని తీసుకోవడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. ఆందోళన తగ్గుతుంది. క్యాప్సైసిన్ యాంటిడిప్రెసెంట్‌గా పనిచేస్తుంది. "ఫీల్ గుడ్" ఎండార్ఫిన్‌లను విడుదల చేసి, ఉత్సాహంగా ఉంచుతుంది. పచ్చి మిర్చిలోని ఫైటోన్యూట్రియెంట్లు శ్వాసనాళాన్ని శాంతపరచి, ఆస్తమా, దగ్గు, జలుబుల వంటి ఊపిరితిత్తుల వ్యాధుల నుండి ఉపశమనం కలిగిస్తాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా ఇవి తగ్గిస్తాయి. అలోవిరాను మించిన ప్రయోజనాలు" యాంటీబ్యాక్టీరియల్ గుణాల కారణంగా, పచ్చి మిర్చి అథ్లెట్ ఫుట్, జోస్టర్, పెద్దప్రేగు ఇన్ఫెక్షన్ల వంటి అనేక వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మొత్తంగా, పచ్చి మిర్చి కేవలం కారం కోసం మాత్రమే కాకుండా, అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ఒక ముఖ్యమైన ఆహార పదార్థం. ఆరోగ్యకరమైన చర్మానికి అవకాడో నుండి జింక్ వరకు కీలక పోషకాలు, వాటిని ఎలా పొందాలి అనే అంశాలపై మరింత సమాచారం తెలుసుకోండి.

# కలగూర, టమాటా రోటి పచ్చడి.. తింటే అస్సలు వదిలిపెట్టరు!


మనం తినే ఆహారం మన ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది. మనం తీసుకునే ఆహారంలో పోషకాలు పుష్కలంగా ఉంటే మనకు ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఇక ఆకుకూరలను తింటే మన శరీరానికి కావాల్సిన విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా అందుతాయి. అయితే చాలామంది ఆకుకూరలను కూరగా వండితే ఇష్టంగా తినరు. కలగూర, టమాటా పచ్చడి అదే పచ్చడి చేస్తే చాలా ఇష్టంగా లాగిస్తారు. అందుకే ఆకుకూరలు ఏవైనా సరే కాస్త టమాటాలు జోడించి పచ్చడి చేస్తే అది వేడి అన్నంలో అమృతంలా పోతుంది. అసలే ఆకుకూరలు తనని వారు కూడా తింటారు. ప్రస్తుతం మనం కలగూర(తోటకూర), టమాటా పచ్చడి ఎలా తయారు చెయ్యాలో చూద్దాం . మరిన్ని కనుగొనండి తాజా తెలుగు వార్తలు స్పోర్ట్స్ వేర్ క్రీడా వార్తలు



ఆరోగ్యం సప్లిమెంట్స్ ప్రకటన సేవలు కావలసిన పదార్థాలు: కలగూర ( తోటకూర) ? 2 కట్టలు టమాటాలు ? 4 పచ్చిమిర్చి ? 10 కారాన్ని బట్టి వెల్లుల్లి ? 8 రెబ్బలు ఉప్పు ? తగినంత జీలకర్ర –1 టేబుల్ స్పూన్ నూనె ? 2 టేబుల్ స్పూన్లు ఆవాలు ?½ స్పూన్ పోపు గింజలు– 1 స్పూన్ ఎండుమిర్చి ? 1 చింతపండు– కొద్దిగా కరివేపాకు ? 2 రెమ్మలు తయారీ విధానం: ముందుగా కలగూరను అందులోనూ తోటకూరను శుభ్రంగా కడిగి నీరు వడకట్టాలి. బాణలిలో కొద్దిగా నూనె వేసి కట్ చేసిన టమాటాలు, పచ్చి మిర్చి, కొద్దిగా చింతపండు వేసి బాగా మగ్గనివ్వాలి. తర్వాత అదే పాన్ లో తోటకూర వేసి బాగా మగ్గేవరకు ఉంచాలి. స్టౌవ్ ఆఫ్ చేసి చల్లారిన తర్వాత దీనిని మిక్సీలో కానీ, రోట్లో కానీ నూరుకోవాలి. రోట్లో నూరితే సూపర్ టేస్ట్ ఉంటుంది. రుచినే కాదు, మంచి పోషకాహారం కూడా! ఇలా చేస్తే అసలే వదిలిపెట్టరు ఉప్పు వేసి రోటిలో లేదా మిక్సీలో బాగా పేస్ట్ లా కాకుండా నూరాలి. నూరే సమయంలో అందులో జీలకర్ర, ఉప్పు, వెల్లుల్లి వేసి నూరుకోవాలి. తర్వాత మరో పాన్‌లో నూనె వేసి అందులో పోపు గింజలు, ఆవాలు, ఎండుమిర్చి, కరివేపాకు వేసి తాలింపు పెట్టాలి. ఆ తాలింపును పచ్చడిలో కలపాలి. ఇందులో కొన్ని ఉల్లిపాయ ముక్కలను కలుపుకుని తింటే బాగుంటుంది . రుచికరమైన కలగూర టమాటా పచ్చడి రెడీ అయ్యింది. ఈ పచ్చడిని అన్నంలో కానీ, రోటీ, జొన్న రొట్టె ఇలా ఎందులో తిన్నా బాగానే ఉంటుంది. దీంతో అన్నం వదిలిపెట్టకుండా తినేస్తారు.

# నిమ్మకాయ రోటి పచ్చడి.. ఇలా చేస్తే టేస్ట్ నెక్ట్స్ లెవెల్

నిమ్మకాయతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. నిమ్మకాయను అనేక వంటల్లో వాడతారు. అయితే నిమ్మకాయ నిల్వ పచ్చడి చాలా మంది తయారు చేస్తుంటారు. కానీ నిమ్మకాయ రోటి పచ్చడి అటు టేస్టుతో పాటు ఇటు ఆరోగ్యాన్నీ ఇస్తుంది. మరి నోరూరించే సూపర్ టేస్టీ నిమ్మకాయ రోటి పచ్చడి తయారీకి కావల్సిన పదార్థాలు ఏంటి..? ఈ పచ్చడిని ఎలా తయారు చేయాలి..? నిమ్మకాయ రోటి పచ్చడి తయారీకి కావల్సిన పదార్థాలు చూస్తే.. నిమ్మకాయలు మూడు లేదా నాలుగు, పచ్చిమిర్చి తగినన్ని, నూనె ఒక టేబుల్ స్పూన్, వెల్లుల్లి రెబ్బలు పది, కరివేపాకు మూడు రెమ్మలు, కొత్తిమీర గుప్పెడు, మెంతులు పావు టీ స్పూన్, మిరియాలు అర టీ స్పూన్, జీలకర్ర ఒక టేబుల్ స్పూన్, ఆవాలు ఒక టేబుల్ స్పూన్, ఉల్లియాయ ఒకటి, కరివేపాకు మూడు రెమ్మలు, కొత్తిమీర గుప్పెడు, ఉప్పు రుచికి సరిపడా, పసుపు చిటికెడు తీసుకోవాలి. నిమ్మకాయ రోటి పచ్చడి తయారీ విధానం చూస్తే.. ముందుగా పచ్చిమిర్చిని కట్ చేసి పెట్టుకోవాలి. వెల్లుల్లి రెబ్బలపై పొట్టు తీయాలి. ఉల్లిపాయలను కట్ చేసుకోవాలి. అలాగే



నిమ్మకాయలను కట్ చేసి నిమ్మరసం పిండి ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసుకుని గిన్నె పెట్టుకోవాలి. అందులో నూనె వేసి వేడి చేసుకోవాలి. కాగిన నూనెలో ఆవాలు, మెంతులు, మిరియాలు, జీలకర్ర వేయి వేయించుకోవాలి. ఆ తర్వాత ఇందులో పచ్చిమిర్చి తుంపలు వేసి వేయించుకోవాలి. ంశ్రీబనీ ఖీవజీట "వీటి సూప్.. సూపర్: అలోవిరాను మించిన ప్రయోజనాలు" మరిన్ని కనుగొనండి వెల్లుల్లి పచ్చడి నిమ్మరసం నిమ్మకాయ రసం నిమ్మకాయను కూర రోటి ఇప్పుడు అందులో వెల్లుల్లి, కరివేపాకు, కొత్తిమీర తరుగు వేసి కలపాలి. పచ్చిమిర్చి వేగిన తర్వాత పసుపు వేసి స్టవ్ ఆఫ్ చేసి చల్లారనివ్వాలి. ఇప్పుడు పచ్చిమిర్చి మిశ్రమాన్ని రోట్లో వేసుకోవాలి. రుచికి సరిపడా ఉప్పు వేసి కాస్త బరకగా నూరుకోవాలి. ఆ తర్వాత అందులో కట్ చేసిన ఉల్లిపాయ ముక్కలు వేసి దంచుకోవాలి. చివరగా నిమ్మరసం పోయాలి. స్పూన్ తో మరోసారి మెత్తగా రుబ్బి గిన్నెలోకి తీసుకుంటే సరి. సూపర్ టేస్టీ నిమ్మకాయ రోటి పచ్చడి రెడీ అయినట్టే..

# స్పోర్ట్స్ న్యూస్

## గంభీర్.. నీకో దండం! టీమిండియాను వదిలేయ్! ఫ్యాన్స్ ఫైర్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై భారత అభిమానుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు టీమిండియాకు అందించిన సేవలు చాలని, జట్టు నుంచి తప్పుకోవాలని రిక్వెస్ట్ చేస్తున్నారు. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా 1-2తో చేజార్చుకున్న సంగతి తెలిసిందే. ఇండోర్ వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 41 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. 338 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక



భారత్ 296 పరుగులకు ఆలౌటైంది. విరాట్ కోహ్లీ సెంచరీ, నితీష్‌కుమార్ రెడ్డి, హర్షిత్ రాణాలు హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. ఈ ఘోర పరాజయం నేపథ్యంలోనే గంభీర్‌పై ఫ్యాన్స్ మండిపడుతున్నారు. హెడ్ కోచ్‌గా అతని వ్యూహాలు, నిర్ణయాలు, జట్టు ఎంపిక సరిగ్గా లేదని విమర్శిస్తున్నారు. గంభీర్‌ను హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ద్వితీయ శ్రేణి జట్లపై కూడా విజయం సాధించకపోవడం ఏంటని అసహనం వ్యక్తం చేస్తున్నారు. గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాతే గతంలో ఎన్నడూ లేని విధంగా టీమిండియా ఘోర ఓటములు చవిచూసిందని గుర్తు చేస్తున్నారు. టీమిండియా మళ్లీ ఐదు నెలల తర్వాతే వన్డే మ్యాచ్ ఆడనుంది. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా జూలై 14న బర్మింగ్ హామ్ వేదికగా తొలి వన్డే ఆడనుంది. ప్రస్తుతం టీమిండియా ఫోకస్ అంతా ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ మీదే ఉంది. అలాగే జనవరి 21 నుంచి న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ పొట్టి ఫార్మాట్లో గనక ప్రతికూల ఫలితాలు వస్తే మాత్రం.. కోచ్‌గా గౌతమ్ గంభీర్ పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారనుంది. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్ ఫలితం, టీ20 ప్రపంచకప్ 2026లో భారత జట్టు ప్రదర్శనపైనే గంభీర్ భవితవ్యంపై ఆధారపడి ఉంది.

## హర్షిత్ రాణాకు విరాట్ కోహ్లీ స్వీట్ వార్నింగ్!

టీమిండియా ఆల్‌రౌండర్ హర్షిత్ రాణా తాజాగా కింగ్ విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ దంపతులకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. విరాట్ కోహ్లీ స్టేడియంలో ఎంత దూకుడుగా ఉంటాడో వ్యక్తిగత జీవితంలో అంత సరదాగా ఉంటాడని హర్షిత్ పేర్కొన్నాడు. ఐపీఎల్‌లో కేకేఆర్ జట్టు తరఫున మెరిసి ఆపై భారత జట్టులో చోటు సంపాదించుకున్న హర్షిత్ రాణా తొలిసారి అనుష్క శర్మను కలిసినప్పటి అనుభవాన్ని వివరించాడు. "నేను తొలిసారి అనుష్క శర్మను కలిసినప్పుడు గౌరవంగా 'మేడమ్' అని పిలిచాను. అది విన్న విరాట్ వెంటనే నన్ను ఆపి.. 'ఆమెను మేమ్ అని పిలవద్దు, బాబీ(వదిన) అని పిలువు' అని చెప్పాడు" అని హర్షిత్ గుర్తు చేసుకున్నాడు. ఆ సమయంలో విరాట్ సరదాగా అనుష్కతో.. "చూడు అనుష్క.. బయట నా మీద షాంపైన్ చిలకించి ఎంజాయ్ చేసే ఈ కుర్రాడు, ఇప్పుడు నీ దగ్గరకు వచ్చి చాలా పద్ధతిగా 'మేడమ్' అని పిలుస్తున్నాడు" అని ఆటపట్టించాడట. టీవీలో చూసినప్పుడు విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యాలు చాలా కోపంగా, దూకుడుగా కనిపిస్తారని, అందరినీ భయపెడతారని తాను భావించానని హర్షిత్ అన్నాడు. "కానీ వారితో కలిసి ఉన్నప్పుడు అసలు విషయం తెలిసింది. వారు చాలా సరదాగా ఉంటారు. అందరినీ నవ్విస్తూ, ఎంతో సపోర్టివ్‌గా ఉంటారు" అని హర్షిత్ చెప్పుకొచ్చాడు. న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత్ 1-2తో ఓడిపోయిన సంగతి తెలిసిందే. చివరి వన్డేలో విరాట్ కోహ్లీ (124) శతకంతో చెలరేగగా, హర్షిత్ రాణా కూడా అద్భుతమైన హాఫ్ సెంచరీతో పోరాడాడు. వారిద్దరి మధ్య మంచి భాగస్వామ్యం నెలకొన్నప్పటికీ.. టీమిండియా విజయం తీరాలకు చేరుకోలేకపోయింది. కోచ్ గౌతమ్ గంభీర్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ హర్షిత్ ప్రస్తుతం టీమిండియాలో కీలక ఆల్‌రౌండర్‌గా ఎదుగుతున్నాడు.



## రోహిత్ భాయ్ ఫామ్‌లోనే ఉన్నాడు: శుభ్‌మన్ గిల్

న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో విఫలమైన టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మకు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అండగా నిలిచాడు. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో రోహిత్ భారీ స్కోర్లు చేయలేకపోయినా.. మంచి ఫామ్‌లోనే ఉన్నాడని చెప్పాడు. ప్రతీసారి భారీ స్కోర్లు చేయడం సాధ్యం కాదని వెల్లడించాడు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఆదివారం జరిగిన ఆఖరి వన్డేలో న్యూజిలాండ్ 41 పరుగులతో



భారత్‌ను ఓడించి 2-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. భారత గడ్డపై తొలిసారి న్యూజిలాండ్ వన్డే సిరీస్ గెలిచింది. ఈ సిరీస్‌లో రోహిత్ మూడు మ్యాచ్‌ల్లో కలిపి 61 పరుగులే చేశాడు. మూడో వన్డేలో 11 పరుగులే చేసి వెనుదిరిగాడు. ఈ ఘోర పరాజయం అనంతరం మీడియాతో మాట్లాడిన గిల్.. రోహిత్ శర్మతో పాటు భారత స్పిన్ ద్వయం కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజాలకు అండగా నిలిచాడు. అప్పుడప్పుడు ఇలా విఫలమవ్వడం సాధారణమేనని తెలిపాడు. 'రోహిత్ భాయ్ ఆస్ట్రేలియా సిరీస్ నుంచి అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. సౌతాఫ్రికాతో సిరీస్‌లోనూ అదే జోరు కొనసాగించాడు. ప్రస్తుతం అతను సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ప్రతీ ఆరంభాన్ని భారీ స్కోర్లుగా మార్చడం సాధ్యం కాదు. తొలి రెండు వన్డేల్లో అతనికి మంచి ఆరంభాలు లభించాయి. ఒక బ్యాటర్‌గా ఆ ఆరంభాలను సెంచరీలుగా మార్చాలని ఎవరైనా కోరుకుంటారు. కానీ ప్రతీసారి అది సాధ్యపడదు. ఈ సిరీస్‌లో జడేజా విఫలమైనా.. మంచి టచ్‌లోనే ఉన్నాడు. గత రెండేళ్లుగా అతను ఎన్ని మ్యాచ్‌లు ఆడాడో నాకు తెలియదు. కానీ బ్యాటింగ్ పరంగా అతను మంచి టచ్‌లో ఉన్నట్లు కనిపిస్తున్నాడు. అతని విషయం పక్కనపెడితే బ్యాటర్లమైన మేమంతా మాకు లభించిన ఆరంభాలను భారీ స్కోర్లుగా మార్చలేకపోయాం. సాధారణంగా భారత్‌లో ఆడేటప్పుడు హై స్కోరింగ్ మ్యాచ్‌లు చూస్తుంటాం. ఒకవేళ బ్యాటర్లకు మంచి ఆరంభాలు లభించి, వాటిని కనీసం ఇద్దరు బ్యాటర్లయినా పెద్ద స్కోర్లుగా మార్చకపోతే.. విజయం సాధించడం కష్టమవుతుంది. అప్పుడప్పుడు ఇలాంటి ఫలితాలు ఎదురవుతాయి. కుల్దీప్ యాదవ్ గత కొన్నేళ్లుగా చాలా అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. అతను ఎప్పుడూ మాకు వికెట్లు తీసిపెట్టే ప్రధాన బౌలర్. ఈ సిరీస్‌లో అతను ఆశించిన రీతిలో వికెట్లు తీయకపోవడం దురదృష్టకరం. కానీ ఇలాంటి వైఫల్యాలే గుణపాఠం నేర్పుతాయి.' అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. ఈ సిరీస్‌లో భారత స్పిన్నర్లు మూడు మ్యాచ్‌ల్లో కలిపి నాలుగు వికెట్లు మాత్రమే తీసారు. కుల్దీప్ యాదవ్ మూడు మ్యాచ్‌ల్లో కలిపి మూడు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా ఒకే ఒక్క వికెట్ తీసాడు. అది కూడా రెండో వన్డేలో. ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన వాషింగ్టన్ సుందర్ వికెట్లు ఏమి తీయలేదు. భారత స్పిన్నర్లను న్యూజిలాండ్ బ్యాటర్లు స్వీప్, రివర్స్ స్వీప్, స్లాగ్ స్వీప్ షాట్లతో సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. ముఖ్యంగా డారిల్ మిచెల్ భారత స్పిన్నర్లను చెడుగుడు ఆడాడు. ఈ ఇద్దరి వైఫల్యం భారత విజయావకాశాలను దెబ్బతీసింది.

## టీమిండియా ఓటమికి అసలు విలన్లు వారే: సునీల్ గవాస్కర్

న్యూజిలాండ్ జట్టుతో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్‌ను టీమిండియా 2-1 తేడాతో కోల్పోవడంపై క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చివరి వన్డేలో విరాట్ కోహ్లీ(124) అద్భుత సెంచరీతో పోరాడినా టీమిండియాకు ఓటమి తప్పలేదు. ఈ నేపథ్యంలో జట్టు వైఫల్యాలపై పోస్టుమార్టం చేసిన సునీల్ గవాస్కర్.. ఓటమికి ప్రధాన కారణం బ్యాటింగ్ లేదా బౌలింగ్ కాదని.. మన ఫీల్డింగ్ అని కుండబద్ధలు కొట్టారు. న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ సైమన్ డౌల్‌తో జరిగిన చర్చలో గవాస్కర్ భారత జట్టు ఫీల్డింగ్ ప్రమాణాలను తప్పుపట్టారు. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో ఫీల్డర్లు చూపిన ఉదాసీనత కివీస్ బ్యాటర్లకు వరంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. "నేను పేర్లు చెప్పాలని అనుకోవడం లేదు కానీ, కొంతమంది ఆటగాళ్లు చాలా తేలికగా సింగిల్స్ ఇచ్చేశారు. దీనివల్ల బౌలర్లు సృష్టించిన ఒత్తిడి మొత్తం నీరుగారిపోయింది" అని గవాస్కర్ మండిపడ్డారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్లు ఫీల్డింగ్‌లో చురుగ్గా ఉన్నప్పటికీ, మిగతా జట్టులో ఆ చురుకుదనం కనిపించలేదని ఆయన విమర్శించారు. సులభంగా స్ట్రైక్ రొటేట్ చేసే అవకాశం ఇవ్వడం వల్ల డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్ వంటి బ్యాటర్లు ఎలాంటి రిస్క్ తీసుకోకుండానే సెటిల్ అయిపోయారని, ఇది కివీస్ స్కోరు బోర్డు వేగంగా కదలడానికి కారణమైందని విశ్లేషించారు. రోహిత్, కోహ్లీల ఫిట్‌నెస్‌ను సమర్థించిన గవాస్కర్.. జట్టులోని మిగతా యువ ఆటగాళ్ల నిబద్ధతపై పరోక్షంగా ప్రశ్నలు సంధించారు. ఆధునిక క్రికెట్‌లో ఫీల్డింగ్ అనేది మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే అంశమని, అక్కడ అలసత్వం ప్రదర్శించడం క్షమించరాని నేరమని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని ఈ యువ జట్టు ఫీల్డింగ్ విభాగంలో మరింత కష్టపడాల్సి ఉందని, లేకపోతే రాబోయే సిరీస్‌లలో కూడా ఇలాంటి పరాజయాలు తప్పవని సునీల్ గవాస్కర్ హెచ్చరించారు.



## ఐపీఎల్‌ను కాపీ కొడుతూ.. తొలిసారి ఆటగాళ్ల వేలానికి శ్రీకారం..!




టీ20 క్రికెట్‌లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఎఖఒ) పలు దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఫ్రాంచైజీ క్రికెట్‌కు ఆదరణ పెరగడంతో అందరూ ఐపీఎల్ తరహాలోనే వేలాన్ని నిర్వహిస్తున్నాయి. ఇప్పుడు పాకిస్థాన్ సూపర్ లీగ్ (ఖూఒ) కూడా మన ఐపీఎల్‌నే కాపీ కొడుతోంది. ఇన్నాళ్లుగా అనుసరిస్తున్న లాటరీ (డ్రాఫ్ట్) విధానానికి స్వస్తి పలికి.. వేలం ప్రక్రియకు నాంది పలుకనుంది. వచ్చే సీజన్ నుంచే యాక్షన్ ద్వారా ఆటగాళ్లను కొనే పద్ధతిని పీసీబీ అనుసరించనుంది. పాకిస్థాన్ సూపర్ లీగ్‌లోని ఫ్రాంచైజీలు ఇప్పటివరకూ ఆటగాళ్లను లాటరీ విధానం(డ్రాఫ్ట్)లో తీసుకునేవి. 2016లో లీగ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇదే పద్ధతిని పాటిస్తున్నాయి. ఇకపై వేలం ద్వారా క్రికెటర్లను కొనబోతున్నాయి. వచ్చే పదకొండో సీజన్ నుంచి పీఎస్ఎల్ సరికొత్తగా ఉండనుందని సోమవారం పీఎస్ఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సల్మాన్ నసీర్ వెల్లడించాడు. 'పీఎస్ఎల్‌లో భారీ మార్పు రాబోతోంది. ఇన్నాళ్లు లాటరీ ద్వారా ఆటగాళ్లను తీసుకునేవాళ్లం. ఇకపై వేలం విధానాన్ని అనుసరించబోతున్నాం. ఫలితంగా పారదర్శకతతో పాటు పోటీతత్వం కూడా పెరుగుతుంది' అని సల్మాన్ నసీర్ తెలిపాడు. అంతేకాదు 1.3 మిలియన్ యూఎస్ డాలర్లుగా ఉన్న ఫ్రాంచైజీల పర్స్‌ను 1.6 మిలియన్ యూఎస్ డాలర్లకు పెంచుతున్నామని ఆయన వెల్లడించాడు. నలుగురికి ఛాన్స్..ఐపీఎల్ తరహాలో వేలం ద్వారా ఆటగాళ్లను కొనే ప్రక్రియకు పచ్చజెండా ఊపిన నిర్వాహకులు.. ఎంతమందిని అట్టిపెట్టుకోవాలనే విషయంపైనా కసరత్తు చేశారు. ప్రతి ఫ్రాంచైజీ గరిష్టంగా నలుగురిని రీటైన్ చేసుకునేందుకు అనుమతించారు. ఇంతకుముందు ఎనిమిది మందిని అట్టిపెట్టుకునే వీలుండేది. అంతేకాదు.. మెంటర్, బ్రాండ్ అంబాసిడర్, రైట్ టు మ్యాచ్ నిబంధనలను కూడా రద్దు చేసింది. మార్చి 26వ తేదీ నుంచి పీఎస్ఎల్ పదకొండో సీజన్ షురూ కానుంది. ఆలోపే వేలం ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ప్రస్తుతం ఈ లీగ్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్, కరాచీ కింగ్స్, లాహోర్ క్యాలండర్స్, ముల్తాన్ సుల్తాన్స్, పెషావర్ జల్మీ, క్వెట్టా గ్లాడియేటర్స్ జట్లు పాల్గొంటున్నాయి.

## బంగ్లాదేశ్‌కు ఐసీసీ డెడ్‌లైన్!



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్ వేదికగా జరిగే తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చేసిన విజ్ఞప్తికి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నిరాకరించినట్లు తెలుస్తోంది. మెగా టోర్నీకి తక్కువ సమయం ఉండటంతో వేదికల తరలింపు సాధ్యం కాదని బీసీబీకి ఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే జనవరి 21లోపు భారత్‌కు వచ్చేది రానిది తేల్చుకోవాలని బీసీబీకి ఐసీసీ డెడ్‌లైన్ విధించినట్లు ప్రముఖ క్రికెట్ వెబ్‌సైట్ ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్‌ఫో పేర్కొంది. అయితే ఈ విషయంపై ఐసీసీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన అయితే రాలేదు. ఒకవేళ బంగ్లాదేశ్ మొండిపట్టుతో ఉంటే టోర్నీ నుంచి తప్పించనున్నారు. బంగ్లా స్థానంలో తదుపరి ర్యాంక్ కలిగిన స్కాట్లాండ్ జట్టు వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంది. ఫిబ్రవరి 7 నుంచి 8 వరకు జరిగే టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. అయితే భద్రతా కారణాలను సాకుగా చూపుతూ బంగ్లాదేశ్ తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని ఐసీసీకి లేఖ రాసింది. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఇంత తక్కువ సమయంలో వేదికలను తరలించడం సాధ్యం కాదని ఐసీసీ చెబుతోంది. అయినా బీసీబీ మొండి పట్టు వీడటం లేదు. ఈ క్రమంలోనే ఢాకాలో జరిగిన సమావేశంలో బీసీబీకి ఐసీసీ డెడ్‌లైన్ విధించినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ జట్టు భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లదని ఐసీసీ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఇంగ్లండ్, ఇటలీ, నెపాల్, వెస్టిండీస్‌తో గ్రూప్ సీలో ఉన్న బంగ్లాదేశ్.. లీగ్ దశలో భారత్ వేదికగా నాలుగు మ్యాచ్‌లే ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 7న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో తమ తొలి మ్యాచ్ లో వెస్టిండీస్‌తో.. ఇదే వేదికగా ఫిబ్రవరి 9న ఇటలీ, ఫిబ్రవరి 14న ఇంగ్లండ్‌తో బంగ్లాదేశ్ తదుపరి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 17న ముంబైలోని వాఖండే వేదికగా నేపాల్‌తో మూడో మ్యాచ్ ఆడనుంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఆ జట్టు ఆటగాళ్లను ఐపీఎల్ నుంచి బహిష్కరించాలని భారత్ వ్యాప్తంగా డిమాండ్లు రావడంతో ముస్తాఫిజుర్ రెహ్మాన్ ను కేకేఆర్ తొలగించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై ఆగ్రహంగా ఉన్న బీసీబీ భద్రత పరమైన కారణాలను తెరమీదికి తెచ్చింది.

## టీమిండియా కొంపముంచిన హర్షిత్ రాణా అత్యుత్సాహం!

సొంతగడ్డపై టీమిండియాకు మరో ఘోర పరాజయం ఎదురైంది. మూడేళ్ల తర్వాత భారత జట్టు స్వదేశంలో వన్డే సిరీస్‌ను చేజార్చుకుంది. బంతితో తేలిపోయి, బ్యాటుతో తడబడిన భారత్.. మూడో వన్డేలో న్యూజిలాండ్ ఆధిపత్యానికి తలంచింది. మరోవైపు డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్ సూపర్ శతకాలతో న్యూజిలాండ్ 41 పరుగుల తేడాతో చిరస్మరణీయమైన విజయాన్నందుకుంది. తద్వారా మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకొని సరికొత్త చరిత్ర సృష్టించింది. భారత గడ్డపై వన్డే సిరీస్ గెలవడం న్యూజిలాండ్‌కు ఇదే తొలిసారి. విరాట్ కోహ్లీ విరోచిత శతకంతో పోరాడినా ఫలితం లేకపోయింది. అయితే తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి, యువ పేసర్ హర్షిత్ రాణా అత్యుత్సాహం టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది. 338 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో టీమిండియాకు ఆశించిన ఆరంభం దక్కకపోగా.. టాపార్డర్ దారుణంగా విఫలమైంది. రోహిత్ శర్మ(11), శుభ్‌మన్ గిల్(23), శ్రేయస్ అయ్యర్(3), కేఎల్ రాహుల్(1) తీవ్రంగా నిరాశపర్చడంతో భారత్ 71 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన నితీష్ కుమార్ రెడ్డితో కోహ్లీ ఇన్నింగ్స్ నిర్మించాడు. ఆచితూచి ఆడిన ఈ జోడీ వీలు చిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. నితీష్ క్రీజులో సెట్ అయిన తర్వాత దూకుడుగా ఆడాలని మేనేజ్‌మెంట్ అతనికి సూచించింది. దాంతో నితీష్ బ్యాట్‌కు పనిచెప్పాడు. రెండు భారీ సిక్స్‌లు బాది హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. భాగస్వామ్యం కూడా 88 పరుగులకు చేరడంతో టీమిండియాకు తిరుగులేదని అనుకున్నారు. మరోవైపు నితీష్ తగ్గేదేలే అంటూ తన హాఫ్ సెలెబ్రేట్ చేసుకున్నాడు. కానీ క్లార్క్ వేసిన ఆ మరుసటి ఓవర్‌లోనే భారీ షాట్ ఆడబోయి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఇది భారత్‌ను దెబ్బతీసింది. కోహ్లీతో కలిసి నితీష్ మరో 50 పరుగులు జోడించినా ఫలితం మరోలా ఉండేది. నితీష్ అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన హర్షిత్ రాణా అద్భుతమైన షాట్లతో అలరిస్తూ అందర్నీ ఆశ్చర్యపరిచాడు.




# సంక్రాంతి చిత్రాలు.. ఇప్పుడే అసలు పరీక్ష..



సంక్రాంతి పండుగ సందర్భంగా టాలీవుడ్ బాక్సాఫీస్ కు మంచి ఊపొచ్చిందని చెప్పాలి. ఒకేసారి ఐదు చిత్రాలు విడుదల కావడం, థియేటర్లు తక్కువగా ఉండడం వంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ, తెలుగు రాష్ట్రాల్లో అన్ని సినిమాలకు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. పండుగ వాతావరణంలో ప్రేక్షకులు భారీ సంఖ్యలో థియేటర్లకు వచ్చారు. ఓవర్సీస్ మార్కెట్ లో కూడా టాలీవుడ్ చిత్రాలు వారం రోజుల పాటు ఆధిపత్యం కొనసాగించాయి. అయితే ఇప్పుడు సంక్రాంతి పండుగ సెలవులు ముగియడంతో పాటు ఫస్ట్ వీకెండ్ కూడా కంప్లీట్ అయిపోయింది. దీంతో నేడు అంటే సోమవారం ఎవరి పనుల్లో వాళ్లు బిజీ అయిపోయారు. స్కూల్స్ ప్రారంభమయ్యాయి. ఎంప్లాయిస్ వారి వారి ఆఫీసులకు వెళ్లిపోయారు. దీంతో కచ్చితంగా థియేటర్స్ కు వచ్చే ఆడియన్స్ సంఖ్య తగ్గుతుంది. తద్వారా బాక్సాఫీస్ వద్ద వసూళ్లు కూడా ఆటోమేటిక్ గా తగ్గిపోవడం సాధారణ విషయమే. కానీ వీక్ డేస్ లో కూడా థియేటర్స్ లో సరైన ఆక్యుపెన్సీ కొనసాగితేనే సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిలబడగలుగుతాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. అందుకే ఇప్పుడు సంక్రాంతికి రిలీజ్ అయిన అన్ని చిత్రాలకు అసలు పరీక్ష అని చెప్పాలి. వర్కింగ్ డేస్ ప్రారంభం కానుండటంతో ఐదు సినిమాలు.. ది రాజా సాబ్, మన శంకర వరప్రసాద్ గారు, నారీ నారీ నడుమ మురారి, అనగనగా ఒక రాజు, భర్త మహాశయులకు విజ్ఞప్తి చిత్రాలకు వీక్ డే పరీక్ష ఎదురైంది. నిజానికి సంక్రాంతి చిత్రాల్లో మూడు సినిమాలు మన శంకర వరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు, నారి నారి నడుమ మురారి మంచి టాక్ అందుకున్నాయి. తొలి వీకెండ్ లో మంచి వసూళ్లు సాధించాయి. మన శంకర వరప్రసాద్ అయితే బ్రేక్ ఈవెన్ కూడా కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. మిగతా అనగనగా ఒక రాజు, నారి నారి నడుమ మురారి సినిమాలకు మాత్రం రెండో వారం కీలకమే. సాలిడ్ వసూళ్లు రాబడితే సేఫ్ జోన్ లోకి వస్తాయి. అదే సమయంలో రాజా సాబ్, భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలు తొలుత మంచి ఓపెనింగ్ సాధించిన ప్పటికీ, ఆ తర్వాత ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద నిలబడ లేకపోయాయని చెప్పాలి. ఆ రెండు సినిమాల మౌత్ టాక్ అంతగా అనుకూలంగా లేకపోవడంతో వసూళ్లు తగ్గాయి. కానీ ఇప్పుడు వీక్ డేస్ లో మినిమమ్ కలెక్షన్స్ సాధిస్తేనే.. టార్గెట్ లో కాస్త అయినా రికవరీ అయ్యే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే సంక్రాంతి పండుగ తర్వాత వచ్చే వర్కింగ్ డేస్ అన్ని సినిమాలకు అసలైన పరీక్షగా మారనుంది. పండుగ వసూళ్లు, తొలి వీకెండ్ కలెక్షన్లు ఎంత ఉన్నా, వీక్ డేస్ లో నిలబడిన సినిమాలే చివరకు విజేతలుగా నిలుస్తాయని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. మరేం జరగనుందో.. వీక్ డేస్ లో ఏ సినిమా ఎంత మొత్తంలో వసూళ్లు సాధిస్తుందో వేచి చూడాలి.


# నయనతారకు పోటీగా రష్మిక!




: దక్షిణాది చిత్ర పరిశ్రమలో నెంబవర్ హీరోయిన్ ఎవరు? అంటే లేడీ సూపర్ స్టార్ నయనతార పేరే వినిపిస్తోంది.ప్రఖ్యాత తమిళ, తెలుగు పరిశ్రమల్లో నయన్ ఇమేజ్ ఎంతో ప్రత్యేకం. ఎంత మంది హీరోయిన్లు ఉన్నా? మరెంత మంది కొత్త భామలు నిత్యం దిగుతమతి అవుతున్నా నయనతారను ఇంచు కూడా కదపలేకపోయారు. చిత్ర పరిశ్రమలో నయన్ తనని తాను అలా బిల్డ్ చేసుకుంది. తాను ప్రాధాన్యత ఇచ్చేది డబ్బుకు కాదు..అంతకు మించి అంటూ ఎన్నో సందర్భాల్లో ప్రూవ్ చేసుకుంది. ఇదే నయన్ క్రేజ్ కి ఓ స్పెషల్ రీజన్ గా చెప్పొచ్చు మరో ఏడాది రెండేళ్ల పాటు నయనతారకు ఎలాంటి పోటీ ఉండదు. కానీ రెండేళ్ల తర్వాత సన్నివేశం మారే అవకాశం ఉంది. లేడీ సూపర్ స్టార్ కు పోటీగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నా తయారవుతుందనే గెస్సింగ్స్ తెరపైకి వస్తు న్నాయి. 'పుష్ప' విజయంతో రష్మిక పాన్ ఇండియాలో ఎంతగా ఫేమస్ అయిందో తెలిసిందే. అదే క్రేజ్ తో బాలీవుడ్ లో నూ బిజీ నటిగా మారింది. నెటి జనరేష్ హీరోయిన్లలలో అత్యధిక పారితోషికం అందుకుంటోన్న నటిగా గుర్తింపు దక్కించుకుంది. ప్రత్యేకించి సౌత్ లో ఎనలేని క్రేజ్ ని సొంతం చేసుకుంది. సొంత పరిశ్రమ కన్నడలో వివాదాస్పదం అవ్వడానికి పరోక్షంగా ఈ క్రేజే కారణం అన్నది అంతే వాస్తవం. ఇదే క్రేజ్ తో సౌత్ లో ఎన్నో కొత్త అవకాశాలు క్యూ కడుతున్నాయి. కానీ రష్మిక మాత్రం సౌత్ సినిమాల్ని లైట్ తీసుకుంటుంది. తమిళ, తెలుగులో గొప్ప అవకాశాలైతే తప్ప కమిట్ అవ్వడం లేదు. నయనతార కూడా కొంత కాలంగా ఇదే విధానంలో సినిమాలు చేస్తోంది. బాలీవుడ్ లో మాత్రం ఎలాంటి అంతరం లేకుండా పని చేస్తోంది. అలాగే రష్మిక లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతోనూ సత్తా చాటే ప్రయత్నాలు సీరియస్ గానే చేస్తుంది. ఇప్పటికే 'ది గర్ల్ ఫ్రెండ్' తో మంచి విజయాన్ని అందుకుంది. ఆ సినిమాకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. త్వరలో 'మైసా' అనే హారర్ థ్రిల్లర్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. రిలీజ్ అయిన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇలాంటి హిట్ రష్మిక ఖాతాలో పడితే సౌత్ లో ఇమేజ్ రెట్టింపు అవుతుంది. నయనతార కూడా లేడీ ఓరియేంటెడ్ సినిమాలు చేస్తోంది. కానీ వాటితో మార్కెట్ లో ఇంపాక్ట్ చూపించలేకపోతుంది. ఈ రెండు జానర్లలో నయన తార-రష్మిక లను పోలిస్తే రష్మిక బెస్ట్ గా కనిపిస్తోంది. నేషనల్ క్రష్ ఇలాగే కొనసాగిస్తే నయనతార స్థానానికి ఎసరు పెట్టడం ఖాయమే.

# గౌతమ్ ఎంట్రీ.. ఆ ఇద్దరు నిర్మాతల మధ్య గట్టి పోటీ!


సూపర్ స్టార్ మహేష్ బాబు వారసుడు గౌతమ్ ఘట్టమనేని వెండితెర అరంగేట్రం ఎప్పుడు ఉంటుందా అని ఘట్టమనేని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే బాలనటుడిగా '1 నేనొక్కడినే' సినిమాలో తన మార్క్ చూపించిన గౌతమ్, ఇప్పుడు హీరోగా ఎంట్రీ ఇవ్వడానికి గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. సూపర్ స్టార్ కృష్ణ గారి లెగసీని, మహేష్ బాబు స్టార్‌డమ్‌ని ముందుకు తీసుకెళ్లే మూడో తరం వారసుడిగా గౌతమ్ ఎంట్రీపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం గౌతమ్ సినిమాకు సంబంధించిన ట్రైనింగ్ విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నారు. కేవలం బ్యాక్ గ్రౌండ్ ఉంది కదా అని వచ్చేయకుండా, నటనలో మెలకువలు నేర్చుకోవడానికి అమెరికా వెళ్లారు. అక్కడ ప్రతిష్టాత్మకమైన న్యూయార్క్ ఫిల్మ్ అకాడమీలో యాక్టింగ్ కోర్స్ చేస్తున్నారు. ఇది పూర్తయి ఇండియాకు తిరిగి రాగానే, హీరోగా పరిచయం కావడానికి రంగం సిద్ధమవుతోంది. అయితే ఇప్పుడు అసలు చర్చ గౌతమ్‌ను ఇండస్ట్రీకి పరిచయం చేసే ఆ లక్కీ ప్రొడ్యూసర్ ఎవరు అనే దానిపైనే నడుస్తోంది. ఈ రేసులో ప్రధానంగా ఇద్దరు బడా నిర్మాతల పేర్లు గట్టిగా వినిపిస్తున్నాయి. వారిలో ఒకరు సీనియర్ నిర్మాత అశ్వినీ దత్ కాగా, మరొకరు మహేష్ బాబుకు అత్యంత సన్నిహితుడైన అనిల్ సుంకర. ఈ ఇద్దరూ గౌతమ్ మొదటి సినిమాను తమ బ్యానర్‌లో నిర్మించడానికి పోటీ పడుతున్నట్లు టాక్. గౌతమ్ ఇంకా ట్రైనింగ్‌లో ఉండగానే, ఇక్కడ టాలీవుడ్‌లో మాత్రం ఆయన డెబ్యూ కోసం నిర్మాతల మధ్య గట్టి పోటీ నెలకొంది. అశ్వినీ దత్ గారికి స్టార్ కిడ్స్‌ను ఇండస్ట్రీకి పరిచయం చేసిన సెంటిమెంట్ చాలా బలంగా ఉంది. గతంలో మహేష్ బాబును 'రాజకుమారుడు' సినిమాతో ఆయనే పరిచయం చేశారు. అలాగే రామ్ చరణ్ (చిరుత), అల్లు అర్జున్ (గంగోత్రి) వంటి స్టార్ హీరోల మొదటి సినిమాలు కూడా వైజయంతీ మూవీస్ బ్యానర్‌లోనే వచ్చాయి. ఆ సెంటిమెంట్ ప్రకారం గౌతమ్‌ను కూడా ఆయనే లాంచ్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయం ఉంది.మరోవైపు అనిల్ సుంకర కూడా ఈ ప్రాజెక్ట్ పట్ల అంతే ఆసక్తిగా ఉన్నారు. మహేష్ బాబుతో అనిల్ సుంకరకు ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దూకుడు, సరిలేరు నీకెవ్వరు వంటి బ్లాక్ బస్టర్ సినిమాలను అందించిన ఆయన, గౌతమ్ ఎంట్రీ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారట.





# ఈవారం ఓటీటీలో సందడి చేయనున్న సినిమాలు, సీరిస్ లు ఇవే!

సంవత్సరం నుండి ఓటీటీ ఆదరణ భారీగా పెరిగిపోయింది.దీనికి కారణం కరోనా.. కరోనా మహమ్మారి కారణంగా ప్రతి ఒక్కరు ఇంటికే పరిమితం అవడంతో.. సమయం గడపడానికి కుటుంబ సభ్యులతో కలిసి తమకు ఇష్టమైన సినిమాను ఓటీటీలో వీక్షిస్తూ వీటికి భారీ పాపులారిటీని అందించారు. ఇక అప్పటినుంచి సినిమా ఇండస్ట్రీనే శాసించే స్థాయికి ఓటీటీ పరిశ్రమ ఎదిగిపోయింది. ఈ క్రమంలోనే ఎప్పటికప్పుడు మంచి మంచి సినిమాలను ప్రేక్షకులకు అందిస్తూ వినోదాన్ని పంచుతున్న ఈ ఓటీటీలు ఆమె బ్యాక్ గ్రౌండ్ ఏంటో తెలుసా? ప్రతివారం లాగే ఈవారం కూడా ఓటీటీలో ఎన్నో వినోదాత్మకమైన సినిమాలు స్ట్రీమింగ్ అవుతున్నాయి. రొమాన్స్, క్రైమ్, థ్రిల్లర్, స్పోర్ట్స్, హర్రర్ వంటి జానర్ లో పలు చిత్రాలు ఇప్పటికే కొన్ని స్ట్రీమింగ్ కి రాగా.. మరికొన్ని స్ట్రీమింగ్ కి సిద్ధమవుతున్నాయి. మరి ఈ వారం ఓటీటీలలో సందడి చేస్తున్న చిత్రాలు / వెబ్ సిరీస్ ల విషయానికి వస్తే.. జీ -5: 1).45 (కన్నడ మూవీ): జనవరి 23 2). కాళీ పోట్కా (బెంగాలీ సిరీస్): జనవరి 23 3). మస్తీ 4 (హిందీ కామెడీ మూవీ): జనవరి 23 ంశ్రీబనీ ఖీవజీట - నెట్ ఫ్లిక్స్ : ఏకంగా 13 తెలుగు సినిమాలతో.. 4). సిరాయ్ ( తమిళ్ క్రైమ్ డ్రామా మూవీ).. జనవరి 23 నెట్ ఫ్లిక్స్: 1). ఎ బిగ్ బోల్డ్ బ్యూటిఫుల్ జర్నీ - జనవరి 20 2). క్వీర్ ఐ సీజన్ 10 (ఇంగ్లీష్ సిరీస్ ) : జనవరి 21 3). తేరీ ఇష్క్ మెయిన్ ( తెలుగు డబ్బింగ్ మూవీ -అమర కావ్యం): జనవరి 23 4). సండోకన్ (ఇంగ్లీష్ సిరీస్) : జనవరి 19 5). జస్ట్ ఏ డ్యాష్ సీజన్ 3(ఇంగ్లీష్ సిరీస్) : జనవరి 20 6). రిజోలి అండ్ ఐల్స్ సీజన్ 1- 7 (ఇంగ్లీష్ సిరీస్) : జనవరి 20 7). సింగిల్స్ ఇన్ ఫెర్నో సీజన్ 5 (కొరియన్ సిరీస్): జనవరి 20 ఈ వారం రిలీజులివే.. మూవీ లవర్స్ కు పండగే! 8). స్టార్ సెర్చ్ (ఇంగ్లీష్ సిరీస్) :జనవరి 20 9). కిడ్నాపెడ్ :ఎలిజిబెత్ స్మార్ట్ (ఇంగ్లీష్ సినిమా): జనవరి 21 జియో హాట్ స్టార్: 1).ఏ నైట్ ఆఫ్ ది సెవెన్ కింగ్డమ్స్: జనవరి 19 2). గుస్తాక్ ఇష్క్: జనవరి 23 3). హిమ్: స్పోర్ట్స్ సైకలాజికల్ హర్రర్.. జనవరి 19 4). మార్క్: జనవరి 23 5).స్పేస్ జెన్: జనవరి 23 ప్రైమ్ వీడియో: 1). చీకటిలో(తెలుగు క్రైం థ్రిల్లర్ మూవీ) : జనవరి 23 2). ఇట్స్ నాట్ లైక్ దట్: జనవరి 25 3). స్టీల్: జనవరి 21 4). ప్రిపరేషన్ ఫర్ ద నెక్స్ట్ లైఫ్ (ఇంగ్లీష్ మూవీ): జనవరి 19 ఆహా: సల్లియర్గళ్ (తమిళ్ మూవీ): జనవరి 20 ఆపిల్ టీవీ ప్లస్: డ్రాప్ ఆఫ్ గాడ్ సీజన్ 2 (ఇంగ్లీష్ సిరీస్ ): జనవరి 21



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**